PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 25.05.2012, శుక్రవారం సంపుటి : 31 సంచిక : 51 పేజీలు : 16, వెల : ₹ 4




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com



# టెన్షన్... అటెన్షన్!

## జగన్ చుట్టే రాష్ట్ర రాజకీయం

- అన్నిచోట్లా అలర్ట్
- ఏ నిముషమైనా అరెస్ట్

రాష్ట్రంలో ఏం జరుగుతుంది... ఏం జరుగబోతుంది... ప్రతి చోటా ఇదే ప్రశ్న. సీబీఐ జగన్‌ను అరెస్ట్ చేస్తుందా? ఒకవేళ చేస్తే తదనంతర పర్యవసానాలేమిటి? రాష్ట్రంలో నెలకొన్న వాతావరణం చూస్తే జగన్‌ను అరెస్ట్ చేయడం ఖాయమనిపిస్తుంది. రాష్ట్ర డిజిపి, సీబీఐ జాయింట్ డైరెక్టర్‌లిద్దరూ ఒకేరోజు గవర్నర్‌ను కలిసినప్పుడే ఈ విషయం అర్థమైపోయింది. ముందుగానే రాష్ట్రమంతా పోలీసుయంత్రాంగం అప్రమత్తమైంది. జగన్‌ను అరెస్ట్ చేస్తే ఎటువంటి అల్లర్లు రేగకుండా ఉక్కుపాదంతో అణచివేయాలనే ఆదేశాలు కూడా వెళ్లాయి.

తనను అరెస్ట్ చేస్తున్నారనే విషయం జగన్‌కు ముందుగానే అర్థమైపోయింది. అందుకే నా అరెస్ట్‌తో కాంగ్రెస్, తెలుగుదేశంలు అరాచకాలను సృష్టించి, ఆ నిందను నాపై మోపాలని చూస్తున్నాయని ముందుగానే చెప్పాడు. అదే సమయంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌కు కూడా దరఖాస్తు చేసుకున్నాడు. తాను జైల్లోవున్నా తన తల్లి వై.యస్.విజయమ్మే పార్టీని ముందుకు నడుపుతుందంటూ భవిష్యత్ కార్యాచరణను కూడా ప్రకటించాడు. ఇప్పుడు రాష్ట్రమంతా జగన్ హాట్‌టాపిక్. ఏ నలుగురి నోట విన్నా జగన్‌పైనే చర్చ. ఏ పత్రిక చూసినా జగన్ అరెస్ట్‌పై కథనాలు. ఏ ఛానెల్ చూసినా జగన్ అరెస్ట్‌పై ఊహాగానాలు. (మిగతా 13వ పేజీలో)



## కిరణ్ టీమ్‌లో...

# తొలి వికెట్ పడింది

ఏ నిముషానికి ఏం జరుగుతుందో... ఏరోజు ఏ అధికారిని సిబిఐ పిలుస్తుందో... ఏ మంత్రి జైలుకెళ్లాల్సి వస్తుందో... మంత్రులు, అధికారుల గుండెల్లో సిబిఐ గుర్రాలు దౌడుతీస్తున్నాయి.

అవినీతి చరిత్రలో ఒక కొత్తమలుపు... కీలకమైన ఘట్టం... అక్రమాస్తుల కేసుకు సంబంధించి అమాత్యవర్గం నుండి తొలివికెట్ పడింది. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రిగా వున్న మోపిదేవి వెంకటరమణను సిబిఐ గురువారం అరెస్ట్ చేసింది. వాన్‌పిక్ భూముల కేటాయింపు విషయమై గతంలో రెండుసార్లు సిబిఐ విచారణకు హాజరైన మోపిదేవిని గురువారం కూడా రావాల్సిందిగా సిబిఐ నోటీసు జారీచేసింది. బుధవారం దిల్‌కుషా అతిథిగృహంలోని సిబిఐ కార్యాలయంలో ఉదయం 11గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మోపిదేవిని సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ప్రశ్నించాడు. జె.డి. వేసిన ప్రశ్నలతో మోపిదేవికి ముచ్చెమటలు పట్టాయి. వాన్‌పిక్ వ్యవహారంలో మోపిదేవి అరెస్ట్ తప్పదని బుధవారం సాయంత్రానికే తేలిపోయింది. గురువారం (మిగతా 13వ పేజీలో)



## నగరమంతా జనం... జనం...

# సుబ్బరాముడి ప్రభంజనం!

(వివరాలు 16వ పేజీలో)






# సమరానికి శ్రీకారం



కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న టి.సుబ్బరామిరెడ్డి



తెలుగుదేశం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న వంటేరు వేణుగోపాలరెడ్డి



వైయస్సార్‌కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి



సిపిఎం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న చంద్ర రాజగోపాల్

PDF Compressor Free Version



# నేటి ఫలితాలే... రేపటికి సంకేతాలు

## తేలనున్న భవిష్యత్తు!











రేపు జరుగనున్న నెల్లూరు లోక్‌సభ ఉపఎన్నిక అయా పార్టీల భవిష్యత్‌ను, ఆ పార్టీల నుండి పోటీచేస్తున్న అభ్యర్థుల భవితవ్యాన్నే కాదు, జిల్లాలో ఏ పార్టీ పరిస్థితి ఏంటి? ఏ నియోజకవర్గంలో ఏ నాయకుడి సత్తా ఏంటనేది కూడా తేల్చబోతున్నాయి. ముఖ్యంగా అయా నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీలుగా వ్యవహరిస్తున్న నాయకులకు, అయా అసెంబ్లీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలకు సవాల్‌గా మారనున్నాయి.

నెల్లూరు లోక్‌సభలోకి జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలొస్తాయి. ఒకటి మాత్రం ప్రకాశం జిల్లా కందుకూరు అసెంబ్లీ. ఇక్కడనుండి స్వయంగా మున్సిపల్‌శాఖ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు మెజార్టీ తీసుకురావడం ఆయనకు సవాలే! వైయస్సార్ కాంగ్రెస్ హవాను తట్టుకుని తెలుగుదేశం పోటీని ఎదుర్కొని కాంగ్రెస్‌కు ఆయన ఎంతవరకు మెజార్టీ తేగలడోచూడాలి.

ఇక నెల్లూరు నగరం, రూరల్‌లలో చూస్తే 2009 ఎన్నికలలోనే ఇక్కడ ఎమ్మెల్యేలు అరకొర మెజార్టీలతో గెలిచారు. నెల్లూరు నగరం నుండి పీఆర్పీ ఎమ్మెల్యేగా గెలిచిన ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి ఇప్పుడు నగర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్. మొన్న ఎన్నికలలో ఆయనకొచ్చింది 90ఓట్ల మెజార్టీ. ఇప్పుడు తెలుగుదేశం కొంత డీలాపడ్డా వైయస్సార్ కాంగ్రెస్ బలంగా తయారైంది. పోటీ గట్టిగానే వుంటుంది. ఆ రెండు పార్టీలను తలదన్ని కాంగ్రెస్‌కు మెజార్టీ తేవడం ముంగమూరుకు ముళ్లకంప మీద నడకే.

పంచాయితీవార్డు మెంబర్‌గా సైతం పనికిరాని ఆనం వెంకటరమణారెడ్డి వంటి బలహీనమైన అభ్యర్థిమీదే గత ఎన్నికలలో రూరల్ నుండి వివేకా 3131ఓట్ల తేడాతో గెలిచాడు. ఇప్పుడింకా కాంగ్రెస్ పట్ల ప్రజలలో అంతోఇంతో వ్యతిరేకత పెరిగింది. రూరల్ గ్రామాలలో తెలుగుదేశం హవా కొంత వుంది. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మహాపాదయాత్రతో ఆ పార్టీ కేడర్ స్ట్రాంగ్‌గా తయారైంది. ఈ రెండు పార్టీలను దాటుకుని కాంగ్రెస్‌ను మొదటిస్థానంలో నిలబెట్టడం ఆనం వివేకాకు కత్తిమీద సాము కాగలదు.

కోవూరులో ఏ పార్టీ పరిస్థితి ఏంటనేది మొన్నటి ఉపఎన్నికలతోనే తేలిపోయింది. ప్రస్తుతం కోవూరు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌లుగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు వ్యవహరిస్తున్నారు. మొన్నటి ఉపఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి 23వేలపైచిలుకు మెజార్టీ వచ్చింది. ఈ ఎన్నికలలో ఆ మెజార్టీని తగ్గించడంపైనే కాంగ్రెస్ నాయకులు దృష్టిపెట్టారు. ఈ ప్రయత్నంలో ఆదాల, పోలంరెడ్డిలు ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

కావలిలో మాత్రం కాంగ్రెస్ చాలాబలహీనంగా వుంది. మాజీఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డికి ఇతర నేతలకు మధ్య వర్గవిభేదాలు తీవ్రస్థాయిలో నడుస్తున్నాయి. ఇక్కడ మాగుంట పార్వతమ్మన్నా వుండుంటే పరిస్థితి కొంచెం బాగుండేది. ఆమె ఒంగోలులో పోటీ చేస్తుండడంతో ఇక్కడ ఆమె లేని వెలితి కనిపిస్తుంది. కావలికి విష్ణుతో పాటూ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డిని కూడా ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. గత ఎన్నికలలో అంత వై.యస్. గాలిలో కూడా కాంగ్రెస్ అతిఎక్కువ తేడాతో ఓడిపోయింది కావలిలోనే! మరి విష్ణు, వాకాటిలు కావలి కాంగ్రెస్‌ను ఎక్కడిదాకా లాక్కొస్తారో చూడాలి.

2009ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఎక్కువ మెజార్టీ వచ్చింది ఆత్మకూరు నియోజకవర్గంలోనే! మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నియోజకవర్గమిది. కాంగ్రెస్‌ను అదే స్థాయిలో నిలబెట్టడం ఆనం రామనారాయణరెడ్డి సత్తాకు సవాలే! గత రెండేళ్లలో కాంగ్రెస్ నుండి కొంత కేడర్ వైయస్సార్ కాంగ్రెస్‌కు వెళ్లిపోయింది. తనకొచ్చిన మెజార్టీ మాట దేముడెరుగు... కాంగ్రెస్‌ను ఎన్నోకొన్ని ఓట్లతో మొదటిస్థానంలో నిలబెట్టగలిగితేనే ఆనం తన సామర్థ్యాన్ని చాటినవాడవుతాడు.

ఉదయగిరిలో కాంగ్రెస్ కేడర్ చాలావరకు కకావికలమైంది. అయితే కంభం విజయరామిరెడ్డి రావడంతో కొంత నిలదొక్కుకునే ప్రయత్నం మాత్రం జరిగింది. ఈ అసెంబ్లీకి కూడా ఉపఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మూడు పార్టీలు కూడా ముమ్మరంగా పోటీపడుతున్నాయి. అసెంబ్లీ ఫలితాన్ని బట్టే లోక్‌సభ మెజార్టీ కూడా వుంటుంది. ఏదేమైనా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్షే!


ఓటింగ్‌లో మార్పొచ్చి పార్లమెంటుకు అధికారపార్టీవైపు జనం మొగ్గుచూపిస్తే తప్ప ఫలితాలు ఫ్యానుగాలికే అనుకూలమయ్యే అవకాశాలు ఎక్కువగా వున్నాయి.

## కాంగ్రెస్‌కు ఊపిరినిచ్చాడు...
# కార్యకర్తల్లో ఊపుతెచ్చాడు

"ఏ నిముషానికి ఏమి జరుగునో" అనే పాట రాజకీయాలకు బాగా సెట్ అవుతుంది. రాజకీయాలలో ఓడలు బండ్లు, బండ్లు ఓడలు కావడం కామన్! వ్యక్తిని బట్టి కూడా రాజకీయాలు మారుతుంటాయి. చాలామంది పార్టీని చూసి ఓట్లేస్తుంటారు. అయితే కొన్ని సందర్భాలలో పార్టీకంటే వ్యక్తికి ప్రాధాన్యతనిచ్చి ఓట్లేయాల్సివస్తుంది. పార్టీలను, రాజకీయాలను పూర్తిగా పక్కనపెట్టాల్సి వస్తుంది. కేవలం వ్యక్తిగత స్నేహం మాత్రమే ఇక్కడ కనబడుతుంది.

అలాంటి వ్యక్తిగత స్నేహపూర్వక రాజకీయవాతావరణమే ఇప్పుడు నెల్లూరు జిల్లా రాజకీయాలలో చోటుచేసుకుంది. నెల్లూరు లోక్‌సభ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న డా॥ టి.సుబ్బరామిరెడ్డిని జిల్లాలో చాలామంది కాంగ్రెస్ అభ్యర్థిగా చూడడంలేదు. కేవలం ఓ స్నేహితుడిగా, పదిమందికి సాయం చేస్తుంటాడనే మంచి పేరున్న మంచిమనిషిగా చూస్తున్నారు. కాబట్టే పార్టీలకతీతంగా, రాజకీయాల కతీతంగా ఆయనకు మద్దతు పలుకుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నెల్లూరు

**ఇది టి.యస్.ఆర్.కె సాధ్యం**



లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా సుబ్బరామిరెడ్డి కాకుండా ఇంకెవరన్నా అయ్యుంటే మొన్నటి కోవూరు ఫలితానికి రేపటి నెల్లూరు లోక్‌సభ ఫలితానికి ఏ మాత్రం తేడా వుండదు.

కాంగ్రెస్‌పార్టీ కంటే కూడా సుబ్బరామిరెడ్డి వ్యక్తిత్వం, దాతృత్వమే ఈరోజు ఆయనకు రక్షణకవచంలా మారింది. జగన్‌మీద జనంలో ఎంత అభిమానం వున్నప్పటికి వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి అంటే అసంతృప్తి కూడా వుంది. ఎంపీగా వున్న ఆయన ఈ జిల్లాకు చేసిందేమీ లేదు. జనంతో కలిసింది చాలాతక్కువే. కాని సుబ్బరామిరెడ్డి తత్వం అదికాదు. ఎప్పుడూ ప్రజలతో కలిసుండే మనిషి, జనం కోసం ఏదోఒకటి చేస్తుండే మనిషి. కాబట్టే పార్టీలను పక్కన పెట్టి నెల్లూరు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని చాలామంది టీఎస్ఆర్ వైపు మొగ్గు చూపుతున్నారు. టీఎస్ఆర్ రావడంవల్ల జిల్లా కాంగ్రెస్‌లో సైతం ఉత్సాహం నెలకొంది. మొన్నటిదాకా కాంగ్రెస్ నుండి వైయస్సార్ కాంగ్రెస్‌లోకి విపరీతంగా వలసలు జరిగాయి. టీఎస్సార్ వచ్చాక ఆ వలసలు ఆగిపోవడమే కాదు, ఇతర పార్టీలలో నుండి కాంగ్రెస్‌లోకి వలసవస్తున్నారు.

ఇక ఏ ఎన్నికలలో కూడా ఏ రాజకీయ పక్షంవైపు మొగ్గుచూపని కులసంఘాలు, కళాకారుల సంస్థలు, వివిధ అసోసియేషన్‌లు, సినీ హీరోల అభిమానులు ఈ ఎన్నికలలో టి.ఎస్.ఆర్‌కు బహిరంగంగా తమ మద్దతు పలుకుతుండడం విశేషం. రోజురోజుకు మారుతున్న పరిణామాలతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం ఇనుమడిస్తోంది.

## సీపీఎం లక్ష్యం
# ప్రజాపోరాటాలే...



సభలో ప్రసంగిస్తున్న బి.వి.రాఘవులు


నెల్లూరు లోక్‌సభ నుండి సీపీఎం అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ 21వ తేదీ నామినేషన్ దాఖలు చేసారు. ఈ సందర్భంగా నెల్లూరులోని టౌన్‌హాల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల కార్మికులు ఈ ప్రదర్శనలో పాల్గొని ఎర్రజెండాలను రెపరెపలాడించారు.

ప్రదర్శనకు ముందు పురమందిరంలో జరిగిన సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి బి.వి.రాఘవులు మాట్లాడాడు. ఇప్పటి ఉపఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలు కులాలు, మతాల పేర్లు వాడుకుంటూ నీచరాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించాడు. రాష్ట్రంలో ఇప్పుడు 18 స్థానాలకే ఉపఎన్నికలు జరుగుతున్నా మొత్తం రాష్ట్రమంతా ఎన్నికలు జరుగుతున్నాయన్న వాతావరణం నెలకొందన్నారు. ఓట్లు కొనుగోలుకు నోట్లకట్టలను సిద్ధం చేసారన్నాడు. ఇసుక, మద్యం సిండికేట్‌ల నుండి అవినీతి సొమ్మును వసూలుచేస్తే 200రూపాయల పింఛన్‌ను వెయ్యిరూపాయలకు పెంచవచ్చని, పిచ్చుక గూళ్లలాంటి ఇందిరమ్మ ఇళ్ల స్థానంలో పెద్దపెద్ద మేడలు కట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. గెలిచినా ఓడినా ప్రజల పక్షాన నిలిచి ప్రజాసమస్యలపై పోరాడేది సీపీఎం అని, కాబట్టి ప్రజలు సీపీఎం అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని కోరాడు.

ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య, లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు నర్రా శ్రీధర్, సీపీఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, జాలా అంజయ్య, దామా చెంచయ్య, జనార్ధన్‌రెడ్డి, మోహన్‌రావు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్, ఎస్పీ**

# తీరికా లేదు... పాలనా లేదు!




ఎన్నికలంటే ఇప్పుడు పెద్ద తతంగమైపోయింది. ఎక్కడపట్టినా పోలీసు తనిఖీలు. పోలీసుల భయంతో డబ్బులు తీసుకుపోలేక వ్యాపారులు తమ లావాదేవీలు ఆపుకుంటున్నారు. ఇక ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందంటే ఎక్కడిపనులు అక్కడే బంద్. కొత్త పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు వుండవు. అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోతాయి.

ఇవన్నీ ఒకెత్తయితే నెలరోజులపాటు ఉపఎన్నికల పుణ్యమా అని జనానికి అధికారులు అందుబాటులో వుండరు. తహశీల్దార్ ఆఫీసుకెళితే ఆయన ఎన్నికల డ్యూటీకి వెళ్లాడంటారు. పోలీస్‌స్టేషన్ కెళ్తే ఎస్ఐ బందోబస్తుకు వెళ్లారంటారు. మండల స్థాయిలో ఏ అధికారి కూడా నెలరోజులు ప్రజలకు చిక్కరు.

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకయితే ఎన్నికల డ్యూటీలే ఎక్కువైపోతున్నాయి. తమ విలువైన కాలాన్ని వాళ్లు ఎన్నికల నిర్వహణకే కేటాయించాల్సివస్తుంది. ఇటీవల కోవూరు ఉపఎన్నికల మూలంగా దాదాపు నెలరోజుల పాటు కలెక్టర్, ఎస్పీలిద్దరు కూడా ప్రజలకు అందుబాటులో లేకుండాపోయారు. ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించడం పెద్ద సవాల్‌గా మారడంతో వారు ఎన్నికల నిర్వహణకు తమ సమయాన్నంతా కేటాయించాల్సి వస్తోంది.

ఇప్పుడు నెల్లూరు లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీకి ఉపఎన్నికల నేపథ్యంలో కలెక్టర్, ఎస్పీలకు కంటిమీద కునుకు లేకుండాపోతోంది. ఉదయం నుండీ రాత్రి వరకు ఎన్నికల కార్యకలాపాలను మానిటరింగ్ చేయడానికి కాలం గడిచిపోతోంది.

PDF Compressor Free Version


Cyan Magenta Yellow Black



## వాడిపోతున్న కమలం...

# కేడర్ కకావికలం

- కమ్యూనిస్టులే నయమనిపిస్తున్నారు
- ఓట్లు లేకున్నా పోటీలో నిలుస్తున్నారు


భారతీయ జనతా పార్టీలో ట్రబుల్‌షూటర్‌గా పేరుగాంచిన జాతీయ నాయకుడు యం.వెంకయ్యా నాయుడు సొంత జిల్లా అయిన నెల్లూరులో ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందా? పార్టీని వెన్నంటి నడిచిన కార్యకర్త లంతా ఇతరపార్టీలవైపు పరుగులుతీస్తున్నారా? బీజేపీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులే కరువవుతున్నారా? జిల్లాలో చోటుచేసుకుంటున్న పరిణామాలను చూస్తుంటే పై ప్రశ్నలన్నింటికి అవుననే సమాధానమే లభిస్తుంది.

తమ ఉనికిని కాపాడుకోవడంలో కమ్యూనిస్టులకు వున్నంత శ్రద్ధ కమలం పార్టీ వారికి లేకుండా పోతుంది. ఏ ఎన్నికలొచ్చినా కమ్యూనిస్టులే కాదు, బీఎస్పీ, లోక్‌సత్తా, రాజ్యాధికారపార్టీ వంటి కేడర్, లీడర్‌లేని పార్టీలు సైతం తమ అభ్యర్థులను నిలుపుతుంటే ప్రతి గ్రామంలోనూ కొంతవరకైనా కేడర్‌గల బీజేపీ మాత్రం పోటీకి రావడంలేదు. ఖచ్చితంగా ఓడిపోతాం... అలాంటప్పుడు పోటీచేయడం దండగ... అనేదే పోటీచేయక పోవడానికి కారణమైతే, ఈ ఉపఎన్నికలలో ఖచ్చితంగా ఓడి పోతామనే విషయం కొన్ని ప్రధానపార్టీలకు కూడా తెలుసు. అయినా వాళ్లెందుకు పోటీ చేస్తున్నట్లు? తమ ఓట్లను, తమ కేడర్‌ను కాపాడుకోవడానికే కదా..!

మొన్న కోవూరు ఉపఎన్నికలలో బీజేపీ పోటీ చేయలేదు. కాని సీపీఎం పోటీచేసి కనీసం 3వేల ఓట్లన్నా తెచ్చుకుంది. ఇప్పుడు నెల్లూరు లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి కూడా బీజేపీ దిగడం లేదు. ఉదయగిరిలో రెండు సార్లు బీజేపీ జెండా ఎగిరింది. 1983లో అంత ఎన్టీఆర్ ప్రభంజనంలో కూడా ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా వెంకయ్యనాయుడు 22వేల ఓట్ల తేడాతో గెలిచారు. కాని వెంకయ్యనాయుడు ఈ నియోజకవర్గాన్ని వదిలి వెళ్లాక ఇక్కడ పార్టీ కేడర్ సరైన నాయకత్వంలేక చెల్లా చెదురైంది. కాంగ్రెస్, తెలుగుదేశంలలోకి చాలా మంది జంప్ అయ్యారు. కనీసం ఇక్కడ పార్టీ తరపున పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా కరువయ్యారు.

నెల్లూరు లోక్‌సభ నుండి ఒంటరిగా పోటీచేసి దాదాపు లక్షఓట్లు తెచ్చుకున్న చరిత్ర వుంది బీజేపీకి. 1992 ప్రాంతంలో ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన గడ్డం లక్ష్మీనారాయణ ఎవరితో పొత్తు లేకుండానే లక్ష ఓట్ల దాకా తెచ్చుకున్నాడు. అప్పట్లో బీజేపీ ఎంత బలంగా వుండేదో అనడానికి ఇది నిదర్శనం. 2004లో తెలుగుదేశంతో పొత్తులో భాగంగా బీజేపీ నెల్లూరు లోక్‌సభ, నెల్లూరు, ఆత్మకూరు అసెంబ్లీ నుండి పోటీచేసి ఓడిపోవడం జరిగింది. 2009 ఎన్నికలలో జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలకు గాను ఆ పార్టీ కేవలం 5 స్థానాలలో మాత్రమే పోటీచేసింది. ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికలలో పోటీకి దూరంగా వుంటుంది. ఈ ఎన్నికలలో పోటీచేసినా బీజేపీ గెలవడం వుండదు. లేకపోతే కేడర్‌ను పెంచుకోవడానికంటే కేడర్‌ను నిలుపుకోవడానికి ఎన్నికలలో పోటీయే మార్గం.

బీజేపీ అల్లాటప్పా పార్టీయేం కాదు. ఆరెస్సెస్, విహెచ్‌పి, ఏబివిపి వంటి పటిష్ట అనుబంధ సంఘాలున్నాయి. ప్రతి ఊరిలోనూ పటిష్టమైన కేడర్ వున్నా, ఆ పార్టీ పోటీకి ఎందుకు వెనుకడుగు వేస్తుందో ఆ పార్టీ నాయకులే ఆలోచించుకోవాలి.

- మాగుంట పార్వతమ్మ

# ప్రజలే ఆమె కుటుంబం



మాగుంట పార్వతమ్మ, భర్త సుబ్బరామరెడ్డి జీవించి వున్నప్పుడు ఆమె రాణి కాదు కాదు మహారాణి. తన భర్త ఆదర్శాలే ఆశయంగా ఆయన ఆశయాలే ఆదర్శంగా ఆమె నేడు ఒంగోలు అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తోంది. పార్వతమ్మది తొలినుండీ చాలా సున్నితమైన మనస్తత్వం. ఆపదలో వున్న వారిని చూస్తే చలించిపోయే తత్వం. భర్త మరణించిన తరువాత ఒంగోలు నుండి పార్లమెంటు సభ్యురాలిగా ఆ తరువాత కాలంలో కావలి నుండి శాసనసభ్యురాలిగా ప్రజాసేవలో ఆమెకు మంచి మార్కులే లభించాయి. అటు యం.పి.గానైనా, ఇటు శాసనసభ్యురాలిగానైనా ఎక్కువరోజులు ప్రజలతో సంబంధాలు పెట్టుకుంటూ వారి మంచిచెడులను పట్టించుకుంటూ సమర్థవంతమైన నాయకురాలిగా ఆమె రాజకీయ ప్రస్థానాన్ని సాగించారు.

2009లో వ్యక్తిగత కారణాలూ, కుటుంబ పరిస్థితులు తదితర అంశాలను దృష్టిలో వుంచుకుని ఆమె పోటీకి దూరంగా వున్నారు. నిత్యం ప్రజలతో సంబంధాలు నెరుపుతూ వారి బాగోగులను పట్టించుకుంటూ వారే కుటుంబంగా కాలం గడిపే పార్వతమ్మ లాంటి వాళ్లకు రాజకీయాలకు దూరంగా వుండడమంటే కష్టమే! అందుకే ఆమె కోవూరు ఉపఎన్నిక తరుణంలో మళ్లీ తెరపైకి వచ్చారు. చివరిదాకా ఆమె పేరు వినపడినప్పటికీ ఆఖరు నిముషంలో జరిగిన మార్పుతో పోలంరెడ్డి అభ్యర్థిత్వాన్ని పార్టీ ఖరారు చేసింది. పార్వతమ్మ నిరుత్సాహ పడలేదు, నిరాశకు గురికాలేదు. తన శక్తిమేరకు పోలంరెడ్డి విజయం కోసం కృషిచేసింది. తన పుట్టినింటి నుండి మెట్టినింటి వరకూ గడపగడపా తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం అలుపులేకుండా కష్టపడింది.

అంతలోనే మళ్లీ ఎన్నికలు. అనూహ్యంగా ఒంగోలు అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిగా పార్వతమ్మ పేరును అధిష్టానం ఖరారుచేసింది. అక్కడ ప్రధానంగా బాలినేని శ్రీనివాసులరెడ్డి మీదనే పార్వతమ్మను పోటీకి దించారు. బాలినేని రాజకీయ జీవితం ప్రారంభించిన తొలినాళ్లలో మాగుంట సుబ్బరామిరెడ్డికి శిష్యుడు. వాసుగా ప్రసిద్ధిచెందిన బాలినేనికి అతితక్కువకాలంలో ఎక్కువ గుర్తింపు వచ్చేస్థాయికి సుబ్బరామిరెడ్డి ప్రోత్సహించాడు. వై.యస్. తోడల్లుడు వై.వి.సుబ్బారెడ్డి చెల్లెల్ని వాసు పరిణయమాడడంతో వై.యస్. ఆశీస్సులు కూడా వాసుకి పుష్కలంగా లభించాయి. నాయకుడిగా మంచి గుర్తింపుని సాధించడంతో పాటు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో వుంటాడనే ప్రచారం వాసుకి ఈ ఎన్నికలలో ప్లస్‌పాయింట్ కావడంతోపాటు వై.యస్.జగన్ పార్టీ అభ్యర్థి కావడం అదనపు హోదా. ఇక్కడ మాగుంట కుటుంబానికి మంచి పేరుంది. ముఖ్యంగా ఇదే (మిగతా 13వ పేజీలో)

## ప్రజాసేవలో మేటి...

# దానధర్మాలలో ఘనాపాటి!

## - టీఎస్ఆర్‌ను కీర్తించిన లగడపాటి



సమైక్యాంధ్ర ఉద్యమంలో బుల్లెట్‌లా తెలంగాణవాదుల గుండెల్లోకి దూసుకుపోయిన నాయకుడు విజయవాడ ఎంపీ లగడపాటి రాజగోపాల్. మన నెల్లూరువాసే. కాకపోతే విజయవాడలో స్థిరపడి, విజయవాడనే తన రాజకీయ కేంద్రంగా మార్చుకున్నాడు. ఓ పక్క ప్రజాప్రతినిధిగా, మరోపక్క పారిశ్రామికవేత్తగా ఆయనకు ప్రతిక్షణం అమూల్యమే.

కాని మంచితనం ఎంతటివారినైనా ఎక్కడికైనా నడిపిస్తుంది. నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న టి.సుబ్బరామిరెడ్డి మంచితనమే రాజగోపాల్‌ను నెల్లూరునగర వీధుల్లో నడిపించింది. సోమవారం ఆయన నెల్లూరు నగరం 5వ డివిజన్‌లో ఇల్లిల్లా తిరుగుతూ సుబ్బరామిరెడ్డికి ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించాడు. నెల్లూరీయుడిగా జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన టి.యస్.ఆర్‌ను గెలిపిస్తే, నెల్లూరుప్రజలు ఆయన సేవలు ఉపయోగించుకోగలుగుతారన్నాడు. ప్రజాసేవలో మేటి, దానధర్మాలలో ఘనాపాటి అయిన టీఎస్ఆర్‌ను గెలిపిస్తే అభివృద్ధిలో నెల్లూరుకు పోటీనే వుండదని లగడపాటి అన్నాడు. ఎంపీగా వున్న మూడేళ్లలో ఏ పల్లెను గాని, ఏ వాడను కాని సందర్శించి, సమస్యలు తెలుసుకోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి లాంటి వారికి ఓట్లేయవద్దని కోరాడు. ఈ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్సేనని, చంద్రబాబు, జగన్‌లు ప్రజాధనం లూటీకే రాజకీయాలలో వున్నారన్నాడు.

ఈ పాదయాత్రలో ఆయన వెంట నెల్లూరు నగరఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రంగయ్యనాయుడు, కిన్నెర ప్రసాద్, సాయి లలిత, కొట్టే వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నిరంజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



మతపెద్దల దీవెనలు




చిన్నారి బోసినవ్వులను ఆస్వాదిస్తూ...



పెద్దలతో మాటామంతి

PDF Compressor Free Version






## మన ఎంపీలు దండగ

రాష్ట్రాన్ని పాలించే పార్టీయే కేంద్రంలో అధికారంలో వుంది. 31 మంది మన రాష్ట్ర ఎంపీలు దయా దాక్షిణ్యాల మీద యూపీఏ ప్రభుత్వం నడుస్తున్నప్పటికి రాష్ట్రాభివృద్ధికి ఏ విధంగానూ గౌరవాదరం లేదు. మన ఎంపీలలో ఎక్కువమంది కాంట్రాక్టర్లు, వ్యాపారాలు కావడం వల్ల వారు సొంత వ్యవహారాలు చూసుకోవడానికే సరిపోతుంది. ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించే తరిమెల నాగిరెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య తెన్నేటి విశ్వనాథం లాంటి ప్రజాప్రతినిధులు మనకు లేకుండా పోయారు.

ఎస్.రామచంద్రారెడ్డి, చెన్నై.

## అందరిపై విచారణ

వైయస్ హయాంలో జరిగిన కుంభకోణాలపై జగన్మోహన్‌రెడ్డిని ఒక్కడినే బాధ్యుడిని చేయడం ఎంతవరకు సబబు. ఆ సమయంలో వున్న మంత్రులు కూడా దీనికి బాధ్యత తీసుకోవాలి. వైయస్ హయాంలో పోర్టు, సెజ్‌లు మీద ఎన్నో ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా పోర్టు కుంభకోణంలో ఆయనే ప్రధాన పాత్రధారి. ఆయన మీద కూడా విచారణ చేపట్టొచ్చుగా? సీఎం కేంద్రీకు దమ్ముంటే తన మంత్రుల మీద కూడా సిబిఐ విచారణ జరిపించాలి.

ఎ.జయప్రకాష్‌రెడ్డి, కావలి.

## వట్టిమాటలే

వట్టిమాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టవోయ్ అన్న గురజాడ అప్పారావు కవి ఆలోచనకన్నా ఇది రెట్టింపు. జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు దుర్వినియోగం అవుతున్నాయని ప్రధాని వాపోయారు. ఎక్కడ ఉపాధి జరిగినా ఈ ప్రపంచంలో పదవులు మొదలు ప్రధానమంత్రి వరకు ఏదో దుర్వినియోగం కాకుండదు... అయితే దుర్వినియోగం కారణంగా నాగేనాటి పాలకులు నాటి వారే. అలాగే ఇక దేశాభివృద్ధి పనులు దుర్వినియోగం చేస్తే దేశం అస్తవ్యస్తమవుతుంది. ప్రధాని మన్మోహన్‌సింగ్ రిమోట్‌కంట్రోల్ ద్వారా పరిపాలన సాగిస్తున్నారు. అది ఏదైనా దుర్వినియోగం కదా! సోనియాగాంధీయే ప్రధాని మంత్రిగా ఉండడానికి తెరచాటు కారణం ఎందుకు? ఆమె సీటు సైడ్‌లో ఉండి తోలు బొమ్మలాట ఎందుకు?

వద్దిపూడి దయాసాగర్, నెల్లూరు.

## 'ప్రభా'తం

ఎంతకాలం పరిపాలించామన్నది కాదు, ఎంత బాగా పరిపాలించామన్నదే ప్రజాప్రతినిధులకు ప్రామాణికం కావాలి. ఒక ఏడాది పరిపాలించినా ఒక తరంవాళ్ళు గుర్తుపెట్టుకునేటట్లుండాలి. పరిపాలనలో విఫలమైనప్పుడు సుదీర్ఘకాలం పరిపాలించామనేది ట్రాక్‌రికార్డు వున్నా ఒకటే, లేకున్నా ఒకటే!

కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం 8ఏళ్ళు పూర్తి చేసుకుంది. ప్రధానిగా మన్మోహన్‌సింగ్‌కు కూడా అంతే వయసు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీల తర్వాత భారతదేశాన్ని ఎక్కువకాలం ఏలిన ఘనత ఆయనదే! భవిష్యత్‌లో ఈ అవకాశం ఇంకే నాయకుడికి కూడా దాకపోవచ్చు. ఎందుకంటే మరో రెండేళ్ళు కూడా ఆయనే ప్రధాని పదవిలో కొనసాగుతారనేది నిర్వివాదాంశం. కాబట్టి పదిపాటిగా పదేళ్ళ ఈ పుణ్యభూమిని పాలించే సువర్ణావకాశం ఆయనకు దక్కింది.

కాని ఆయనవల్ల ఈ దేశానికేం ఒరిగింది. మన్మోహన్‌సింగ్ అనే నాయకుడు వచ్చునాటికి, నిజాయితీకి బ్రాండ్ అంబాసిడర్! ఇందులో ఎటువంటి సందేహం లేదు. ఆయనలోని నిజాయితీ ఈ దేశంలో అవినీతిని అరికట్టగలిగిందా? అవినీతి కుంభకోణాలను రూపుమాపగలిగిందా? అక్రమార్కుల భరతం పట్టగలిగిందా? ఎనిమిదేళ్ళ ఆయన పాలనలో ఎన్నో కోషిస్తున్నట్లు.

మొదటి ఐదేళ్ళు ఆయన పరిపాలన సమర్థవంతంగా సాగినట్లే కనిపించింది. ప్రజలకు కూడా ఆ విధంగా అనిపించింది. కాబట్టే 2009లో రెండో దఫా కూడా యూపీఏ అధికారంలోకి రాగలిగింది. వాస్తవంగా ఆలోచిస్తే 2009ఎన్నికలకు ముందే యూపీఏ పరిపాలనా వైఫల్యాలకు పునాదులు ఏర్పడ్డాయి. దేశవ్యాప్తంగా పాక్‌ప్రేరేపిత ఉగ్రవాదుల దాడులు జరిగి, ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైన పరిస్థితుల్లో కూడా యూపీఏ రెండోసారి అధికారంలోకి రాగలిగిందంటే ఆరోజుకు మన్మోహన్‌సింగ్ విధానాల పట్ల ప్రజల్లో కొంత ఆదరణ వుంది. ఆయన క్లీన్ ఇమేజ్ కూడా యూపీఏకు దోహదపడింది.

రెండోదఫా పరిపాలన మొదలుకాగానే వైఫల్యాలు పుట్ట పగిలినట్లు బయటకొచ్చాయి. గత మూడేళ్ళలో వెలుగుచూసిన కుంభకోణాలు, అవినీతి కేసుల్లో జైలుకెళ్లిన మంత్రులు యూపీఏ పరిపాలన ఎంత నేరపూరితంగా వుందో వెల్లడించారు. తొలివిడతలో స్వతంత్ర్యంగా వ్యవహరించిన మన్మోహన్‌సింగ్ రెండోవిడత పరిపాలనలో మాత్రం పూర్తిగా సోనియాగాంధీ చేత రిమోట్ కంట్రోల్‌గా మారిపోయాడు. మొదటి విడతలోనే కేంద్రంలో అధికారంలోకి రాగానే సిబిఐ ద్వారా బోఫోర్స్ ఫైలును మూయించేసి ప్రభుత్వంపై అనధికారశక్తుల ప్రభావం ఎంతగా వుందో నిరూపించారు. రెండోవిడత పాలనలో ఒకదాని వెంట ఒకటి కుంభకోణాలు వెలికి వస్తున్నా బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి మన్మోహన్‌సింగ్ తటపటాయిస్తూ వచ్చారు. అవినీతి ఆరోపణలెదుర్కొన్న మంత్రులను ప్రధాని వెనకేసుకొచ్చిన సంఘటనలూ లేకపోలేదు. ఇదంతా కూడా సోనియా ఆదేశాలతోనే జరిగిన ప్రక్రియ.

ప్రధానిగా మన్మోహన్‌సింగ్ విఫలమయ్యారు. ప్రభుత్వంగా యూపీఏ వైఫల్యం చెందింది. పెరిగిన ద్రవ్యోల్బణం, క్షీణిస్తున్న రూపాయి విలువ, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు యూపీఏ దారుణవైఫల్యాలకు సంకేతాలు. 2008లో అమెరికాతో కుదుర్చుకున్న అణుఒప్పందం బిల్లును ఆమోదింపజేయడానికి యూపీఏ సర్కార్ తన ప్రభుత్వాన్ని సైతం పణంగా పెట్టింది. అప్పటివరకు మిత్రపక్షాలుగా వున్న వామపక్షాలను అణుబిల్లు కోసం పంతంతో శత్రుపక్షాలుగా మార్చుకుంది. అణుబిల్లును గట్టెక్కించడానికి లక్ష్యంతో పంతంలో గోడదిలాగా ఇతర పార్టీల ఎంపీలకు బేరంపెట్టి కొనుగోలుచేసి ప్రజాస్వామ్య చరిత్రలో భారత్‌లో వున్న అమ్ముడుపోయే స్వభావం కల ఎంపీలు ఎక్కడవుందరని నిరూపించింది. ఎలాగైతేనేం అణుబిల్లును ఆరోజు ఆమోదింపజేసుకుంది.

### వార్షికోత్సవ బహుమతి



యూపీఏకు 8ఏళ్లు నిండాయి. గణాంకాలలో ఇదొక రికార్డుగా చెప్పుకోవడానికి ఉపయోగపడుతుందేగాని, దేశానికి మేమిది చేసామని చెప్పుకోవడానికి యూపీఏ పెద్దల వద్ద ఏమీ లేకుండాపోయింది. 8వ వార్షికోత్సవం సందర్భంగా పెంచిన పెట్రోలుధరలే యూపీఏ నిర్వాకానికి అద్దంపడుతున్నాయి.

అమెరికా మెహర్బానీ కోసం ఇంత తాపత్రయం పడ్డ యూపీఏ పెద్దలు దేశంలో అవినీతిని అంతమొందించడానికి రూపొందించిన జనలోక్‌పాల్ బిల్లు విషయంలోనూ, మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలోనూ చిన్న చూపే చూసారు సరికదా... అవినీతికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలను కఠినంగా అణచాలని చూసారు.

గత మూడేళ్లలోనే యూపీఏ ప్రతిష్ట పాతాళానికి పడిపోయింది. 2014కు రాహుల్‌ను ప్రధానిని చేయాలన్న ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్‌పెద్దలు ప్రధానిగా మన్మోహన్‌సింగ్‌ను బలహీనపరుస్తూ వచ్చారు. కాని, దాని ప్రభావంతో మన్మోహన్‌సింగ్ బలహీనమైన ప్రధానే కాదు, కాంగ్రెస్ అంతకంటే బలహీనమైన పార్టీగా మారిపోయింది. కాంగ్రెస్ దేశవ్యాప్తంగా కూడా ఎంతగా బలహీనపడిందనడానికి ఇటీవలవరకు జరిగిన వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాలే పెద్దఉదాహరణ.

దేశంలో యూపీఏ ప్రతిష్ట మసకబారిందని, కాంగ్రెస్‌కంటే బీజేపీకి జనాదరణ పెరిగిందని వివిధ సంస్థల సర్వేలు సైతం పేర్కొంటున్నాయి. ప్రధానిరేస్‌లో వున్న యువనాయకుడు రాహుల్‌కంటే కూడా సమర్థవంతమైన పాలనతో అభివృద్ధి ఫలాలను సాధిస్తున్న గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడీనే ముందువరుసలో వున్నాడని స్పష్టం చేస్తున్నాయి. తాజాగా పెంచిన పెట్రోల్ ధరలతో యూపీఏ అంటేనే ప్రజలలో విరక్తి పుడుతుంది. మిగిలిన రెండేళ్ళు కూడా యూపీఏ పాలన ఇంతే ఘోరంగా వుంటే ఫలితం దారుణంగా వుంటుంది.

## 'అంతర్'జాతీయం

- అరుగురు సభ్యుల భారత్-టిబెటన్ సరిహద్దు పోలీస్ బృందం ఈ నెల 19వ తేదీన దిగ్విజయంగా ఎవరెస్టు శిఖరాన్ని చేరుకుని మువ్వన్నెల జెండాను ఎగురవేసారు. ఐటీబీపి స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని ఈ అరుదైన సాహసకార్యాన్ని చేపట్టారు.
- పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తరచూ వివాదాలకెక్కుతున్నారు. ఇటీవల కోల్‌కతాలో నిర్వహించిన ఓ టీవీ లైవ్‌షోలో ఓ ప్రొఫెసర్ అరెస్టుపై విద్యార్థులు ప్రశ్నలు సంధించడంతో మీరు విద్యార్థులా? మావోయిస్టులా? అని విద్యార్థులపై మండిపడుతూ ఆ కార్యక్రమం నుండి అర్ధాంతరంగా వెళ్లిపోయారు.
- ఈ నెల 19వ తేదీన కదిరి-పులివెందుల రోడ్డు మార్గంలో బి.కొత్తపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి ఎస్.గోవిందరాజులు(60) మృతిచెందారు. గేదెలు అడ్డు రావడంతో ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి బోల్తాపడి ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.
- లక్షలాదిమంది అనుచరులు కలిగిన ఆధ్యాత్మిక గురువు బాబా జైగురుదేవ్ 20వ తేదీ ఆగ్రా-ఢిల్లీ రహదారి పైగల తన ఆశ్రమంలో కన్నుమూసారు.
- వృద్ధులకందిస్తున్న వృద్ధాప్యపింఛను 200రూపాయలు వారి గౌరవానికి అవమానకరమని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జైరాం రమేశ్ అన్నారు. దాన్ని 300కు పెంచాలని డిమాండ్ చేశారు.
- వచ్చే పదేళ్లలో అభివృద్ధి, ఉపాధికల్పనకు జి-8దేశాలు పెద్దపీట వేయనున్నాయి. ఆఫ్రికాదేశాల్లో ఐదు కోట్ల మంది పేదలకు పౌష్టికాహారం భద్రత కోసం ఇతర దేశాలతో కలసి కొత్తకూటమిగా ఏర్పడనున్నాయి.
- పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీతో భేటీకి అమెరికా అధ్యక్షుడు ఒబామా నిరాకరించారు. ఒబామాతో సమావేశం కోసం 21వ తేదీన చికాగో వచ్చిన జర్దారీ ఆయనను కలవకుండానే స్వదేశానికి తిరిగొచ్చారు.
- షారుఖ్‌ఖాన్, మాధురీదీక్షిత్ జంటగా నటించిన దేవదాసు చిత్రం మిలీనియం టాప్-8 చిత్రంగా టైమ్‌మేగజైన్ ఎంపిక చేసింది. 2002లో ఈ సినిమా విడుదలై సంచలనం సృష్టించింది.
- పాకిస్తాన్‌లోని పెషావర్‌లోగల గోరక్‌నాథ్ ప్రాచీన ఆలయంపై ముష్కరులు దాడిచేసారు. ఆలయంలో వున్న పవిత్రగ్రంథాలను తగులబెట్టి, కొన్ని విగ్రహాలను తీసుకెళ్లారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- జగన్‌కు యుగయుగాల శిక్ష వాలదు. - లగడపాటి.
వ్యాఖ్య :- అలాగయితే ఏకంగా కాంగ్రెస్‌కు ఎన్నియుగాల శిక్ష వేయాలి?

వార్త :- అరెస్టు భయంతోనే జగన్ యాత్రలు. - ఎంపీ ఆపూరి.
వ్యాఖ్య :- భయపడితే విదేశయాత్రలకు, విహారయాత్రలకు వెళతారుగాని, జనం మధ్య యాత్రలు చేస్తారా?

వార్త :- ఉపఎన్నికల స్థానాల్లో 'దేశం' బస్సుయాత్ర.
వ్యాఖ్య :- కార్లను తగ్గించి డీజిల్ ఖర్చులు తగ్గించుకుందామనేమో!

వార్త :- నా వల్ల ఓట్లు వస్తాయంటే ప్రచారం చేస్తా!. - మాజీమంత్రి శంకర్‌రావు.
వ్యాఖ్య :- కాంగ్రెస్‌కు ఓట్లు రావాలంటే మీరు తెలుగుదేశం తరపునో, వైయస్సార్ కాంగ్రెస్ తరపునో ప్రచారం చేయాలి.

వార్త :- 2004విజయం వెనుక అందరి కృషి. - మాజీ సీఎం నాదెండ్ల.
వ్యాఖ్య :- వెన్నుపోటే కాదు, మీకు అత్మవంచన సంస్కృతి కూడా వున్నట్లుంది.

వార్త :- అమెరికా అధ్యక్షపగ్గాలు చేపట్టాలని వుంది. - హాలీవుడ్ సెక్సీతార మడోనా.
వ్యాఖ్య :- ఇక వైట్‌హౌస్‌లో షూటింగ్‌లే షూటింగ్‌లు...

వార్త :- 20కోట్ల ఖర్చుతో ఆర్భాటంగా ప్రగతి ఉత్సవ్. - బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.
వ్యాఖ్య :- అధికారులకేమో కొద్యుకర్ణీలు... సంవత్సర పండక్కి కోట్లుకోట్లు!

వార్త :- ఏడ్రవందనం స్వగింగ్‌లో సీఎం హస్తం. - చంద్రబాబు.
వ్యాఖ్య :- ఆయనకు ఆ మాత్రం తెలివితేటలుంటే కాంగ్రెస్ హోషారుగానే వుండేదిగా?

వార్త :- మంత్రులను సీబీఐ విచారిస్తే తప్పేంటి. - వయలార్ రవి.
వ్యాఖ్య :- జైలుకో తోసినా తప్పులేదుకదా!

వార్త :- జగన్ ఎప్పటికీ సీఎం కాలేడు. - జానారెడ్డి.
వ్యాఖ్య :- రాజకీయాలు మానేసి జ్యోతిష్యశాస్త్రం నేర్చుకుంటున్నారా ఏంటి?

వార్త :- మంత్రి మోపిదేవి అరెస్ట్.
వ్యాఖ్య :- అధికారుల నుండి ప్రజాప్రతినిధుల వరుస మొదలైనట్లుంది.

# నెల్లూరు కబుర్లు

## జగన్ వస్తాడా? రాడా?



జిల్లాలో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీల తరఫున అగ్రనాయకులందరూ వచ్చారు. ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ, మెగాస్టార్ చిరంజీవి, చంద్రబాబునాయుడు, లగడపాటి రాజగోపాల్ వంటి వాళ్లంతా జిల్లాలో తిరిగిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ తరఫున వున్న ఏకైక స్టార్ లీడర్ జగన్మోహన్‌రెడ్డి. పైనాక్షంతా ఒకెత్తయితే జగన్ ఒక్కడే ఒకెత్తు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ఆయన రాకకోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఈ నెల 28న ఆయన సిబిఐ కోర్టుకు హాజరు కావాల్సి వుంది. 25వ తేదీ తమ ఎదుట హాజరు కావాలని సిబిఐ తాఖీదు జారీచేసింది. 25 లేదా 28వ తేదీలలో ఆయన అరెస్ట్ జరిగే అవకాశాలున్నాయని వూకార్లు వస్తున్నాయి. ఆయన అరెస్ట్ జరిగితే జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ప్రచారానికి రాలేరు కదా! అప్పుడు ఆయన అరెస్టే ఆ పార్టీ అభ్యర్థులకు పెద్ద ప్రచారాస్త్రమవుతుంది.

## టి.ఎస్.ఆర్ గెలుపే అభివృద్ధికి మలుపు

నెల్లూరుజిల్లా పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా అభివృద్ధి చెందాలంటే నూతన మౌలిక వసతులుకావాలి. అవి రావాలంటే కాంగ్రెస్‌పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంట్ స్థానానికి పోటీచేస్తున్న అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డి గెలిపించుకోవాలని జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిన సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈనెల 20న ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త రైల్వేలైనులు, విమానాశ్రయం, రేడియో స్టేషన్ తదితర పనుల అవసరం ఎంతైనా వుందని, వీటిని సాధించుకోవాలంటే టి.ఎస్.ఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపేలా అహర్నిశలు కృషిచేద్దామని అన్నారు. జిల్లాలో మంచి పేరు సంపాదించుకున్న స్వర్గీయ ఎ.సి.సుబ్బారెడ్డి వారసులు ఆనం రామనారాయణరెడ్డి, వివేకానందరెడ్డిల నేతృత్వంలో కాంగ్రెస్‌పార్టీ బలంగా వుందని, దానిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపచేసేందుకు టి.సుబ్బరామిరెడ్డిని తిరుగులేని మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఛాంబర్ జనరల్ కార్యదర్శి బొమ్మిన సతీష్‌బాబు, ఉపాధ్యక్షులు మెంటా బ్రహ్మంగుప్తా, సంయుక్త కార్యదర్శి బి.వి.నరసింహం, జె.వి.కె.బాబు, దర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కేడీ లేడీల అరెస్ట్



మహిళాప్రయాణీకులలా నటిస్తూ తోటి మహిళా ప్రయాణీకుల బ్యాగులను కొట్టేసే నలుగురు కేడీ లేడీల ముఠాను సోమవారం రాత్రి నెల్లూరు సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసారు. మంగళవారం నెల్లూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర ఓఎస్‌డి నరసింహాకిషోర్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రకాశంజిల్లా చీరాలకు చెందిన పూలి కళ్యాణి, దాసరి ఊర్వశి, సాతుపాటి అలివేలు, కంచె సాగరి అనే వారిని సోమవారం రాత్రి నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద అరెస్ట్‌చేసి వారి నుండి 2.40లక్షల విలువచేసే 12సవర్ల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన సీసీఎస్, రెండోనగర పోలీసులను ఓఎస్‌డి అభినందించారు.

# చంద్రబాబు పర్యటన



తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ఈ నెల 29, 30తేదీలలో జిల్లాలో మూడవ విడత ఎన్నికల ప్రచారానికి రానున్నారు. 29వ తేదీన కావలి నియోజకవర్గంలోని పలు మండలాలలో రోడ్ షోలు, సభలలో పాల్గొననున్నారు. 30వ తేదీన ఉదయగిరి నియోజకవర్గంలో పర్యటిస్తారు. చంద్రబాబు పర్యటన విజయవంతం చేసేందుకు జిల్లా పార్టీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు.

### కరెంటుకోత, ఉక్కపోతతో

# తల్లడిల్లుతున్న ప్రజలు

సూర్యభగవానుడికి కోపం వచ్చిందో ఏమో! నెల్లూరు జిల్లాపై నిప్పులు చెరుగుతున్నాడు. 45డిగ్రీల పగటి ఉష్ణోగ్రత అంటే మాటలా! దానికితోడు ఉక్కపోత. పెనం మీద నుంచి పొయ్యిలో పడితే ఎలా వుంటుందో ఈ నెల 19 నుంచి జిల్లా నలుమూలలలోని ప్రజలకు అనుభవానికొచ్చినట్టుయింది. వృద్ధులు, చిన్నపిల్లలు వేడికి తట్టుకోలేక తల్లడిల్లుతున్నారు. ఇళ్లలో నుంచి బయటికి రాకుండా ఎండదెబ్బకు లోపల వుందామా అంటే ఊపిరాడకపోతుండే. అగ్నికి ఆజ్యం పోసినట్టు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందుదామని ఫ్యాను వేస్తే కరెంటులేక అది తిరగకపోయె. కరెంటుకోత లేదన్న ప్రభుత్వ అధికారుల ప్రకటన మాటల్లో ముచ్చటగానే వుంది. అనధికారికంగా గత శనివారం నుంచి సమయ నిర్దేశంలేకుండా కరెంటు కోత అమలవుతూనే వుంది. మరీ పల్లెల్లో కరెంటు కోతకు నియంత్రణ లేకుండా పోయింది. అధికారులనడిగితే మమ్మేం చెయ్యమంటారు. పై నుంచి సరఫరా ఆగిపోయింది అంటున్నారు. తీరా ఆరాతీస్తే విద్యుత్ ఉత్పత్తికేంద్రాల్లో సాంకేతిక లోపాలతో ఈ కొరత ఏర్పడినట్టు తెలిసింది. ఏదేమైనా ఈ ఎండదెబ్బకు మనిషి ముతక రాలిపోకుండా ప్రకృతి దేవతన్నా కరుణిస్తే బాగుండు.


## రాత్రైంటే, పగలైంటే ఎప్పుడైనా దొంగిలించగలం..!

నెల్లూరులో దొంగతనాలు పెరిగిపోతున్నాయి. అది రాత్రి పూటకాదు పట్టపగలే. ఎవరైనా పనిమీద ఇంటికి తాళంవేసి బయటికి వెళ్ళామా! అంతే ఆ ఇంటి తలుపులు బద్దలవుతాయి. విలువైన నగలు, వస్తువులు, ధనం దొంగిలించబడతాయి. ఇది మామూలు సంఘటనలాగా మారిపోయింది. నగరంలో పోలీసులు వున్నా, లేనట్టే అన్నట్టుంది వ్యవహారం. దొంగలకు ఇష్టారాజ్యంగా మారిపోబట్టే ఈ దొంగతనాలు జరుగుతున్నాయని పిస్తోంది. ఈనెల 21న లైకసరోడ్డులో జిల్లా కారాగారానికి దగ్గర్లోని ఇంట్లో వుండే భాస్కర్, భార్య లక్ష్మి మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్ళారు. రాత్రి తిరిగి వచ్చి చూస్తే ప్రధాన ద్వారం తలుపులు పగులగొట్టి వున్నాయి. ఆశ్చర్యపోతూ ఇంట్లోకి వెళ్ళి చూస్తే ఏముంది బీరువాలోని బంగారు ఆభరణాలు దాదాపు ఏనిమిదిన్నర సవరలు, రూ॥10,000/- డబ్బు దొంగిలించినట్టు తేలింది. దీంతో నాలుగో నగర పోలీసులకు వారు ఫిర్యాదు చేయగా ఎస్సై శ్రీనివాసరావు, పోలీసులు ఇంటికొచ్చి పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### మహిళలూ పారాహుషార్...

టీవీ సీరియల్‌ను చూస్తూ అందులో నిమగ్నం అయిన ఓ ఇల్లాలు మోసపోవడింది. భర్త ఇంట్లోనే వున్నాడన్న సంగతి ఆమెకు తెలుసు. అయినా ఒక్కసారి వెనుకకు తిరిగి చూసింది ఎవరో పరాయి వ్యక్తి. నోటమాట రాలేదు. అతను చేతికందిన ఆమె గొలుసు కెంచుకొని వెనుదిరిగి గుండా పారిపోయాడు. కొన్ని క్షణాల తర్వాత తేరుకొని ఆమె అరిచిన అరుపులకు బెడ్‌రూమ్‌లో వున్న భర్త పరుగులు పెట్టాడు. అప్పటికే వీధిలోకి చేరుకున్న దొంగ వెనక్కి చూడకుండా పలాయనం చిత్తగించాడు. నగర నాల్గవ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఎస్‌ఐ వెంకటేశ్వర్లు సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించి కేసునమోదు చేశారు. సినిమా ఫక్కీలో జరిగిన ఈ సంఘటన నెల్లూరు హరనాథపురంలోని రెండవవీధి ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలో జరిగింది. బాధితురాలి పేరు నీరజ. వయస్సు 28 సంవత్సరాలు.


## ఇది పనికిమాలిన ప్రభుత్వం



రాష్ట్రంలో పరిపాలన, ప్రభుత్వం పద్ధతి అనేదే లేకుండాపోయిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.నారాయణ పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు పురమందిరంలో జరిగిన సీపీఐ జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వంవున్నా లేనట్టుగానే వుందన్నారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైంది. మంత్రివర్గంలో వుంటున్న వాళ్లు సిబిఐ విచారణనెదుర్కొంటున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సమన్వయకారకులుగా వుండాల్సిన ప్రజల కోసం పనిచేయాల్సిన ఉన్నతాధికారులు జైళ్లలో వుంటున్నారు. పాపాలకు పాల్పడిన పారిశ్రామికవేత్తలు జైలు కెళ్లిపోతున్నారు. ఎవరి అవినీతి పాపాలు వారిని వెంటాడుతున్నాయని నారాయణ అన్నారు. తీరప్రాంతాలలో మత్స్యకారులకు అండగా వుంటామని చెప్పి మంత్రి మోపిదేవి వెంకటరమణ లక్షల కుటుంబాలకు అన్యాయంచేసి 27వేల ఎకరాలభూములను మాట్రిక్స్‌కు అప్పగించారని, అలాంటి వాళ్లు కూడా జైలుకు వెళ్లకతప్పదన్నారు.

ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరినాథరెడ్డి, ఆ పార్టీ నాయకులు వి.రామారావు, పముజుల దశరథరామయ్య, దామా అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌కు నివాళి



మాజీప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 21వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం నెల్లూరులోని ఇందిరాభవన్‌లో మహిళాకాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, బి.సి.సెల్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళాధ్యక్షురాలు చుండిపల్లి అరుణమ్మ, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు టి.బాలసుధాకర్, బి.సి.సెల్ నాయకులు రఘురాం, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ సంఘ కార్యదర్శికి సన్మానం

సోమవారం నెల్లూరు, పొదలకూరురోడ్డులోని జడ్పీ హైస్కూల్ మైదానంలో జడ్పీ వాకర్స్ సంఘం కార్యదర్శి చిరవోలు రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. జడ్పీ వాకర్స్ సంఘానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుతెచ్చిన రామిరెడ్డిని సత్కరించుకోవడం తమ బాధ్యతగా గుర్తించే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామని అధ్యక్షత వహించిన చలంచర్ల భాస్కర్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వాకర్స్ అధ్యక్షులు బి.మనోహర్‌రెడ్డి, ఎ.సి.స్టేడియం వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎన్.బలరామయ్యనాయుడు, డాక్టర్ అంకిరెడ్డి, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# కవి సమ్మేళనం

సింహపురి సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ ఉదయం 10గంటలకు నెల్లూరు ఆదిత్యనగర్‌లోని ఆదిత్య డిగ్రీ కాలేజీలో "స్త్రీలపై అత్యాచారాలు, హత్యలు" అనే అంశంపై కవిసమ్మేళనం జరుగుతుందని సమాఖ్య అధ్యక్షులు గుబ్బల రాజగోపాలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ సివిల్‌జడ్జి ఎ.నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. సమాఖ్య కార్యదర్శి గుర్రాల రమణయ్య కవిసమ్మేళనం నిర్వాహకులుగా వ్యవహరిస్తారు. డాక్టర్ పట్టాభి పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు తూము భూరి రాజేంద్రప్రసాద్, తెలుగుభాషోద్యమ సమితి అధ్యక్షులు ఆచార్య ఆదిత్య, కవులు జంజం కోదండరామయ్య, యద్దల లలిత, వోరుపల్లి రమణయ్య, సిరిమామిళ్ల కోటేశ్వరరావు, సృజనా వ్యవస్థాపక అధ్యక్షులు దగ్గుపాటి రాధాకృష్ణ ఉపన్యాసకులుగా పాల్గొంటారని ఆయన తెలియజేశారు.

## కరుణామయికి అమెరికా అవార్డు

భగవతి కరుణామయి విజయేశ్వరీదేవికి అమెరికా దేశంలోని చికాగో నగరంలోగల మల్టీఎథినిక్ అడ్వయిజరీ టాస్క్‌ఫోర్స్ సంస్థ "గోల్డెన్ ఈగల్ అవార్డ్-2012"ను బహూకరించారు. పెంచలకోనలోని మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమ నిర్వాహకులు బి.రామ్మోహన్‌రావు, పి.రేవతమ్మలు ఈ విషయం చెబుతూ భారతదేశంలో పేదప్రజల సంక్షేమంకోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఆమెకు ఈ అవార్డు ఇచ్చినట్టు తెలిపారు. రాపూరు, గోనుపల్లి కరుణామయి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, మస్తానరావు, తదితరులు విజయేశ్వరీదేవికి అవార్డురావడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## పెరిగిన వేడి.. రేటు తగ్గని కోడి...

అసలే ఎండాకాలం... కోడి మాంసం వంటికి వేడి. మామూలుగా అయితే ఈ వేసవిలో కోడి మాంసం రేట్లు బాగా తగ్గాలి. కానీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల మాదిరిగానే కోడి మాంసం ధరలు కూడా పెరుగుతున్నాయి. బాయిలర్ కోడి మాంసం కిలో 144రూపాయలకు చేరింది. జిల్లాలో పౌల్ట్రీలు తగ్గిపోవడంతో ఇతర ప్రాంతాల నుండి కోళ్లను తెచ్చుకోవాల్సి వస్తుంది.

PDF Compressor Free Version



# వంచనకు - విశ్వసనీయతకు మధ్య యుద్ధం

## - మేకపాటి రాజమోహన్‌రెడ్డి

కొందరు నాయకుల ఆత్మవంచనకు, విశ్వస నీయతకు మధ్య జరుగుతున్న ఉపఎన్నికల సమరంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఘనవిజయం సాధించబోతుందని ఆ పార్టీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నాడు.

ఆదివారం నెల్లూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొండాయపాలెం గేటు నుండి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వరకు భారీఎత్తున రోడ్‌షో నిర్వహించారు. నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎంతో భారీగా నిర్వహించిన ఈ రోడ్‌షోలో యువకులు, వృద్ధులు, మహిళలు మండేఎండను సైతం లెక్కచేయకుండా పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ వై.యస్.పట్ల విశ్వాసంతో మేం పదవులను త్యజించి పరీక్షకు నిలిచామని, ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న పోరాటంలో ప్రజలు తమవైపే నిలుస్తారన్నాడు. రాష్ట్రంలో జగన్‌కున్న జనాదరణ చూసి కాంగ్రెస్, తెలుగుదేశంలు జడుసుకుంటున్నాయి, ఆ భయంతోనే జగన్‌పై నిందలు మోపుతున్నారు. కాని ప్రజలకు ఎవరేమిటో తెలుసు, సరైన సమయంలో సరైన తీర్పునివ్వడానికి వాళ్లు సిద్ధంగా వున్నారు. జగన్ జన ప్రభంజనంలో కాంగ్రెస్, తెలుగుదేశంలు గల్లంతు కావడం ఖాయమన్నాడు.


సభలో ప్రసంగిస్తున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి


రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తూ మేకపాటి, కాకాణి

ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీఎంపీ జ్ఞానేంద్రరెడ్డి, వైయస్సార్సీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నాయకులు ఆనం వెంకటరమణారెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, మేకపాటి గౌతమ్‌రెడ్డి, మందా బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## కిలారి కోరికను చంపేసిన చంద్రబాబు



ఉద్యోగస్తులలా రాజకీయాలలోనూ పదోన్నతులుంటాయి. పంచాయితీ సర్పంచ్ నుండి కేంద్రమంత్రుల స్థాయికి ఎదిగినవాళ్లు ఎంతోమంది వున్నారు. అలాగే మొన్నటివరకు నెల్లూరునగర తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన కిలారి వెంకటస్వామినాయుడు ప్రమోషన్ కోరుకున్నాడు. తనను నెల్లూరు రూరల్ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమించమని మొన్న నెల్లూరు జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన చంద్రబాబునాయుడిని కోరాడు. ఆ మాటకు చంద్రబాబు తీవ్రఅసహనం వ్యక్తం చేసాడని సమాచారం. జిల్లాలో ఎంతమంది కమ్మవాళ్లకు ఇన్‌ఛార్జ్‌లివ్వాలి... ఇప్పటికే వెంకటగిరికి కురుగొండ్ల రామకృష్ణ వున్నాడు, ఉదయగిరికి బొల్లినేని రామారావు, ఆత్మకూరుకు గూటూరు కన్నబాబు వున్నారు. రెడ్ల ఆధిపత్యంగల జిల్లాలో ఇంతమంది ఒకే సామాజికవర్గానికి ఇన్‌ఛార్జ్‌లనిస్తే పార్టీ ఏమైపోవాలని ఆయన ప్రశ్నించినట్లు తెలుస్తుంది.

# సాంకేతిక విప్లవకెరటం రాజీవ్


రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భారతదేశాన్ని అభివృద్ధిపథంలోనే కాదు, ఆధునికమార్గంలో నడిపిన ఘనత స్వర్గీయ మాజీప్రధాని రాజీవ్‌గాంధీదేనని నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి తిక్కవరపు సుబ్బరామిరెడ్డి పేర్కొన్నాడు. 21వ తేదీన రాజీవ్‌గాంధీ 21వ వర్థంతిని పురస్కరించుకుని నెల్లూరులోని ఏ.సి. స్టేడియం వద్దగల ఆయన విగ్రహానికి టి.ఎస్.ఆర్, ఇతర కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో శరవేగంగా పురోగమిస్తుందంటే అది రాజీవ్‌గాంధీ కృషి ఫలితమేనన్నాడు. త్యాగధనుల కుటుంబంలో పుట్టాడు... దేశం కోసం తన ప్రాణాలనే పణంగా పెట్టాడు. ఆ త్యాగశీలి ఆశయాలను మనమంతా ఆదర్శంగా తీసుకోవాలన్నాడు. 18ఏళ్లకే ఓటుహక్కు కల్పించి రాజకీయాలలో యువతకు పెద్దపీట వేసిన ఘనత రాజీవ్‌దేనన్నాడు. కాంగ్రెస్ త్యాగధనుల పార్టీయని, కాబట్టి ఆ పార్టీ జీవనదిలాంటిదన్నాడు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, విజయవాడ ఎంపీ లగడపాటి రాజగోపాల్, డీసీసీ అధ్యక్షులు చాట్ల నరసింహారావు, మాజీఎమ్మెల్యే సి.వి.శేషారెడ్డి, మాజీమేయర్ భానుశ్రీ, కాంగ్రెస్ నాయకులు మేకల నరేంద్ర, రంగయ్యనాయుడు, ఏసునాయుడు, పెళ్లూరు శ్రీనివాసులు, రాచాల రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పుడూ మీతోనే ఉంటా...

## - వంటేరు

మేకపాటి వైకాపాలో ఎందుకుచేరాడో తెలుసా? ఆస్తులు కాపాడుకునేందుకే. మూడు సంవత్సరాల పాటు పార్లమెంటు సభ్యుడిగా వుండి ఒక్క పనైనా జిల్లాకు చేసిన దాఖలాలు ఉన్నాయా? ఇవి నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి మాటల తూటాలు. నెల్లూరు నగరంలో 39, 40, 42, 43 డివిజన్లలో ఆయన ఎన్నికల ప్రచార రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లనుద్దేశించి మాట్లాడుతూ అవినీతిలో నుంచి పుట్టిన వైకాపాలో చేరి ప్రజల నమ్మికకు ద్రోహంచేసి పూర్తికాలం గడవకుండానే నెల్లూరు పార్లమెంటు ఉప ఎన్నికకు కారణమైన వ్యక్తి రాజమోహనరెడ్డి అని అన్నాడు.



కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి టీయస్సార్‌కు నెల్లూరులో ఎన్ని డివిజన్‌లు వున్నాయో ఏ ప్రాంతం ఎక్కడుందో కనీస పరిజ్ఞానం లేదన్నాడు. ఆయన మాత్రం నేను మీ బిడ్డను, ఈ గడ్డలోనే పుట్టానని ఇప్పుడు అకస్మాత్తుగా వచ్చి ఎన్నికల మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించాడు. ఎప్పుడూ మీతో కలిసి, మీతో కలమెలిసి, మీ ముందే వుండే నాకు మీ అమూల్యమైన ఓట్లేయ్యండని, అభివృద్ధి విషయం నేను చూసుకుంటానని వంటేరు మాటిచ్చాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై పన్నులు మోపడమే పనిగా పెట్టుకుందన్నాడు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైంది. ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు కావడంలేదు. కాంగ్రెస్ మంత్రులు అవినీతి కుంభకోణాల్లో పీకల్లోతులో కూరుకుపోయారు. స్వయంగా ఆ పార్టీ అధ్యక్షుడే మద్యం సిండికేట్లతో భ్రష్టుపట్టిపోయాడు. నిజాయితీగా పని చేస్తున్న అధికారులను సైతం ఈ ప్రభుత్వం బదిలీలు చేస్తుంది. ఇలాంటి పాలకులకు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని వంటేరు పేర్కొన్నాడు.

రోడ్‌షోలో, మహిళలు భారీగా ముందుకు వచ్చి ఆయా డివిజన్‌లలో వంటేరుకు ఘనస్వాగతం చెప్పారు. మంగళ హారతులిచ్చారు. రోడ్‌షో పర్యవేక్షణ బాధ్యతను నెల్లూరు పార్లమెంటు ఇన్‌చార్జ్ బల్లి దుర్గాప్రసాద్ స్వీకరించగా, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పమిడి రవి కుమార్‌చౌదరి, తాళ్ళపాక రమేష్‌రెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.


రోడ్‌షోలో ప్రసంగిస్తున్న వంటేరు వేణుగోపాలరెడ్డి


నాయకులు, కార్యకర్తలతో కలిసి నామినేషన్‌కు బయలుదేరుతున్న వంటేరు

PDF Compressor Free Version



● ముత్తుకూరు

# నిండుగా నిధులు - నీళ్లు మాత్రం నిల్లు!

ప్రపంచపటంలో నెల్లూరుజిల్లాకు ప్రముఖస్థానం ఉంది. శ్రీహరికోట రాకెట్ కేంద్రం, కృష్ణపట్నం ఓడరేవుల వల్లే ఇది సాధ్యమైంది. ప్రపంచ దేశాలకు జలద్వారాన్ని సుగమం చేసిన కృష్ణపట్నం ప్రస్తుతం పారిశ్రామికవాడగా ఐదురెట్ల అభివృద్ధిని సాధిస్తుంది. ప్రత్యేకంగా అక్కడకు రైలుమార్గం వేశారంటే ఎంత ఎదిగిందో అర్థం అవుతుంది. ఇటీవలే నెల్లూరు ముత్తుకూరు రోడ్డును కూడా ఆరులైన్ల రోడ్డుగా విస్తరిస్తున్నారు. ఇంతమించుగా చాలా బ్యాంకులశాఖలు కూడా ముత్తుకూరులో పోటీపడి మరీ తమ లావాదేవీలు జరుపుతున్నాయి. అంతటి అభివృద్ధి పైకికానవస్తున్నా ఆ ప్రాంతంలో మంచినీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారంటే ఎవరికైనా ఆశ్చర్యం కలగకమానదు.

"అంగట్లో అన్నీ వున్నా అల్లుడినోట్లో..." ఉందనే సామెత ఈ ప్రాంతానికి అతికినట్టుగా సరిపోతుంది. పంచాయితీకి ఆదాయవనరులు పుష్కలంగా వున్నా, ప్రత్యేకాధికారుల పాలనలో, సుందరమందనష్టంగా మండలం శోభిల్లుతుంది. రాజకీయనాయకులు మాటలకే పరి మితమవుతున్నారు. మండల అభివృద్ధి అధికారి చేస్తాం, చూస్తాం, పరిశీలిస్తాం, అనే మూడు పదాలతో మాత్రమే విధులు నిర్వహించేస్తున్నారు. ఈ ప్రాంతంలో కలవారికి మినరల్‌వాటర్‌కు కొదవలేదు. రోజులోజు బ్రతుకులు వెళ్లదీస్తుకొనే వారికి మాత్రం గుంతల్లో నీరు మాత్రమే గతి అవుతుంది. కొళాయిలున్నా అవీ గుంటల్లోనే వున్నాయి. వాటికి ట్యాపులుండవు, నీళ్లు ఎప్పుడు వస్తాయో ఎప్పుడు రావో? అర్థంకాదు. ఉదాహరణకు పంచాయితీ పరిధిలోని కొత్త హరిజనవాడను తీసుకుంటే... ఈవాడకు మంచినీటి పైప్‌లైన్ అయితే ఏర్పాటుచేశారు, కాని దాని ఏర్పాటులో ఎన్నో సాంకేతిక లోపాలున్నాయి. గ్రామంకుంటే ఎత్తు తక్కువలో పైపులైన్ లెవలింగ్ వుంటే ఇక ఆ ప్రాంతవాసులకు నీరు ఎలా ఎక్కుతుంది. పైప్‌లైన్ ఏర్పాటు చేసిన రోజునుండీ ఈ సమస్య ఉంది. ఎందరికో అర్జీలు ఇవ్వటం చేసినా సమస్య అపరిష్కృతంగాగానే వుంది. వేసవిలో గొంతు తడుపుకునేందుకు గుంతల్లో నీటిని బెంగుపరచి ముంచుకొని తెచ్చుకుంటున్నారు ఈ ప్రాంత మహిళలు. మండల అభివృద్ధి అధికారి మాత్రం పరిశీలిస్తాం, ప్రారంభిస్తాం, ఏర్పాటుచేస్తాం అంటూ కాలం గడుపుతున్నారు. జిల్లా అధికారులైనా తమ దాహం తీర్చాలని కోరుతున్నారీ ప్రాంతవాసులు.

## గ్రామాల్లో ఉద్రిక్తత

ముత్తుకూరు మండలం వరకవిపూడి గ్రామానికి చెందిన సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న వ్యక్తి, దళితవాడకు చెందిన మరో వ్యక్తిని దుర్భాషలాడటంతో పైనంపురం, వరకవిపూడిల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. పైనంపురంకు చెందిన వారు వరకవిపూడికి వచ్చి గొడవపెట్టుకొని దాడులకు దిగారు. రెండు గ్రామాలలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు జోక్యం చేసుకొని చర్యలు చేపట్టారు.

# వై.యస్ ఆశయాలు నెరవేరుతాయి

**- గౌరు వెంకటరెడ్డి**

వైయస్సార్ అధినేత జగన్‌రెడ్డి 2014 సంవత్సరం ఎన్నికలో అసాధారణ విజయం సాధించి ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం జరుగుతుందని, దివంగతనేత వైయస్సార్ ఆశయాలన్నీ సిద్ధిస్తాయని కర్నూలుజిల్లా వైయస్సార్ కన్వీనర్ గౌరు వెంకటరెడ్డి స్పష్టంచేశారు. కలిగిరిలో 21వ తేదీ వైయస్సార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నెల్లూరు పార్లమెంటు వైయస్సార్ అభ్యర్థి మేకపాటి రాజమోహనరెడ్డి రెండులక్షలపైగా మెజార్టీతో విజయం సాధిస్తారని, అలాగే ఉదయగిరి నియోజకవర్గంలో అసెంబ్లీ బరిలో వున్న మేకపాటి చంద్రశేఖరరెడ్డి 25వేల మెజార్టీతో గెలుస్తారని ఆయన జోస్యం చెప్పారు. జగన్మోహన్‌రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక నానాఇబ్బందులు పెడుతున్నారని, ఇవన్నీ తాత్కాలికమేనని, తెలుగుదేశంపార్టీతో కాంగ్రెస్‌పార్టీ కుమ్మక్కయ్యిందని వైయస్సార్‌ని ఉపఎన్నికల్లో ఓడించటమే ఎజెండాగా పెట్టుకున్నారని, కానీ వారి ఆశలు సాగవని ఆయన అన్నారు. ఉపఎన్నికల తర్వాత వైయస్సార్‌లోకి వచ్చే వలసలను ఆపటం ఎవరివల్లా కాదని చెప్పారు. సమావేశంలో వైయస్సార్ నాయకులు ఐస్నా సునీల్‌రెడ్డి, హరికుమార్‌రెడ్డి, మాలెపాటి వెంకటసుబ్బయ్య, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్షరూపాయలతో బోర్ల మరమ్మత్తు

**వెంకటగిరి కమీషనర్ పుల్లారావు**

లక్షరూపాయల నిధులతో మరమ్మతులకులోనైన బోర్లను యుద్ధప్రాతిపదిక పైన మరమ్మత్తులు చేయిస్తున్నామన్నారు వెంకటగిరి పురపాలక సంఘం కమీషనర్ పుల్లారావు. 21వ తేదీ ఆయన పట్టణంలోని మంచినీటి సమస్యపై విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ సమస్య వల్ల మూడుగంటల్లో నిండాల్సిన ట్యాంక్‌లు ఐదుగంటల సమయం తీసుకుంటున్నాయని, మంచినీటి సమస్య తీవ్రంగా వున్న పట్టణ ప్రాంతాలకు ట్యాంకుల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నామని వివరించారు. పారిశుద్ధ్యం విషయంలో కూడా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.


## రైతుల ధర్నా

చక్కిలి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్‌కోతకు నిరసనగా సోమవారం రైతులు ధర్నా నిర్వహించారు. విద్యుత్‌కోత అధికంగా వుండటం వల్ల పంటలు పండించుకోలేని స్థితిలో వున్నామని, పంటపొలాలను సాగుచేసుకోలేక అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యుత్‌కోతను క్రమబద్ధం చేయకపోతే విద్యుత్ అధికారులను నిర్బంధించటం జరుగుతుందని రైతులు హెచ్చరించారు.

## జననీ సుఖీభవ

# చెక్కుల పంపిణీ

వెంకటగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్లస్టర్ వైద్యాధికారిణి డాక్టర్ రాజేశ్వరమ్మ 21వ తేదీ జననీ సుఖీభవ పథకం చెక్కులను పంపిణీచేశారు. ఆమె మాట్లాడుతూ గర్భిణీలు జననీసుఖీభవ పథకంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పురుడుపోసుకునే వారు గ్రామీణ ప్రాంతాల వారైతే 700 రూపాయలు, పట్టణ ప్రాంతాలవారైతే 600రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. 108 సర్వీసు ద్వారా గర్భిణీస్త్రీలను ఆసుపత్రికి తీసుకొనివచ్చి మరలా తిరిగి వారి ఇంటివద్దకు చేర్చటం జరుగుతుందని ఆమె వివరించారు. అంతేకాకుండా గర్భిణీస్త్రీకి మాతాశిశు రక్షకార్డును అందజేస్తామన్నారు. ఈ కార్డు ద్వారా బిడ్డకు ఐదు సంవత్సరాలలోపు అవసరమైన టీకాలు వైద్యసిబ్బంది వేస్తారని ఆమె పేర్కొన్నారు. 13 నుండి 18సంవత్సరములలోపు కిశోర బాల, బాలికలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మధ్యాహ్నం మూడు గంటల నుండి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు ఇస్తామన్నారు.



PDF Compressor Free Version



# జనం నెత్తిన... పెట్రో మంట



బుధవారం అర్ధరాత్రి నుండి ప్రజలపై కేంద్రప్రభుత్వం పెట్రోల్ బాంబు విసిరింది. ఈ బాంబు ధాటికి సామాన్యుడి గుండె చెరువయ్యింది. పెట్రోల్‌ధర లీటర్‌కు రూపాయో, రెండురూపాయలో కాదు, ఏకంగా 7.50 రూపాయలు పెంచింది. దీంతో బుధవారం రాత్రివరకు 72.15రూపాయలున్న లీటర్ పెట్రోల్‌ధర ఏకంగా 80రూపాయలైంది. జిల్లాలో రోజుకు సరాసరి 2.50లక్షల లీటర్ పెట్రోల్ వినియోగం జరుగుతుంది. వినియోగదారులపై రోజుకు 18.35లక్షలు, నెలకు 5.62కోట్ల భారం పడనుంది.

ప్రతిసారి రూపాయి, రెండురూపాయలు పెంచడం దండగనుకుందేమో కేంద్ర ప్రభుత్వం ఈసారి ఏకంగా 8రూపాయలు పెంచేసింది. పెరిగిన పెట్రోల్‌ధరల ప్రభావంతో రవాణా ఛార్జీలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు సైతం ఆకాశాన్నంటనున్నాయి. బుధవారం అర్ధరాత్రి నుండి పెట్రోల్‌ధరలు పెరుగుతున్నాయని తెలిసి నెల్లూరులోని చాలా పెట్రోల్‌బంకులు బుధవారం సాయంత్రం నుండే నోస్టాక్ బోర్డులు పెట్టేసాయి. పెట్రోల్ వున్నా కూడా పోయలేదు. పెట్రోల్‌ధరలు పెరుగుతున్నాయని తెలిసి వాహనదారులు పెట్రోల్‌బంకుల ముందు బారులు తీరారు. పెట్రోల్‌బంకుల వాళ్లు కొంతవరకు పెట్రోల్‌పోసి, ఆ తర్వాత అయిపోయిందంటూ చేతులెత్తేసారు.

# ఓటర్లను చైతన్యవంతుల్ని చేస్తున్నాం

## - కమీషనర్ ఆంజనేయులు



నెల్లూరు నగరంలోని ఓటర్లకు ఓటుహక్కుపై అవగాహన కల్పించేందుకు కార్పొరేషన్ సిబ్బంది ఏర్పాటుచేసిన హోర్డింగ్స్, పోస్టర్స్‌లు బాగా ఉపయోగపడుతున్నాయని కమీషనర్ ఆంజనేయులు సంతృప్తిని వ్యక్తంచేశాడు. మంగళవారం నగరంలోని హోర్డింగ్స్‌ను, ప్రచార గోడ ప్రతులను ఆయన స్వయంగా తనిఖీచేశారు. ప్రతి ఎన్నికలలోనూ నగరంలో ఓటింగ్‌శాతం తగ్గుతుందని, ప్రజలను చైతన్యపరచేందుకు ఓటింగ్ శాతం పెంచేందుకు తగినచర్యలు చేపట్టున్నామన్నాడు. ఆయన వెంట శానిటరీ సూపర్‌వైజర్ శివనాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు ఆ సుబ్బరామన్నకి నేడు ఈ సుబ్బరామిరెడ్డికి తోడుగా ప్రసన్న



పి.వి.ప్రసన్నరెడ్డి, ఈ పేరు తెలియని వారు నెల్లూరుజిల్లాలో మరీ ముఖ్యంగా నెల్లూరు నగరంలో బహు తక్కువమంది వుంటారు. మూడుపోల్లోళ్లుగా నెల్లూరులో మాగుంట కుటుంబం ప్రసిద్ధిచెందిన అనతికాలంలోనే వారి కుటుంబసభ్యుడిగా కళ్యాణి ఫిలింస్ నిర్వాహకుడిగా అతి కొద్దిరోజుల్లోనే నగరంలోని ప్రముఖుల్లో ఒకడిగా మారిన వ్యక్తి పి.వి.ప్రసన్న.

మాగుంట సుబ్బరామిరెడ్డి రాజకీయ అరంగేట్రం చేసిన నాటి నుండి ఆయన ఏ పని చేపట్టినా ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయగలిగిన సమర్ధుడు ప్రసన్నరెడ్డి. 100రోజులు 200 రోజులు 300రోజులు వంటి సినిమా ఫంక్షన్ల దగ్గర నుండి లక్షలాది మంది పాల్గొన్న సుబ్బరామిరెడ్డి తనయుడి కళ్యాణం, జగదీష్ టైట్లర్ నెల్లూరుకొచ్చినప్పుడు జరిగిన అతి భారీసభ, కోవూరు ఉపఎన్నికలప్పుడు పెళ్ళకూరు రామచంద్రరెడ్డి ఎన్నికల కోసం పోషించిన ముఖ్య సమన్వయకర్త పాత్ర, ఇవన్నీ ఆయన ప్రతిభకు తార్కాణాలే.

సుబ్బరామిరెడ్డి రాజకీయాలతో బిజీగా నెల్లూరు నుండి ఢిల్లీ వరకూ తన ప్రాభావాన్ని కొనసాగిస్తున్న రోజులలో ఆ కుటుంబ ప్రతిష్టని ఆకాశానికి పెంచేసిన వారిలో ప్రసన్నది అతి కీలకపాత్ర.

సుబ్బరామిరెడ్డి మరణానంతరం ఆయన నెల్లూరుకు దూరంగా వెళ్లిపోయాడు. సుబ్బరామిరెడ్డి ఆశీస్సులతో 1994లో నెల్లూరు శాసనసభ్యుడిగా సైతం పోటీచేసి ఓడిపోయిన ఆయన యం.యస్.ఆర్.1 మరణించిన తరువాత ఆ సంస్థలకు, జిల్లాకి క్రమంగా దూరమై, జి.వి.కె సంస్థల్లో వేల కోట్ల రూపాయల ప్రాజెక్ట్‌లకు బాధ్యులుగా వ్యవహరిసన్తా క్షణం కూడా తీరికలేకుండా వుంటున్నాడు.

ప్రస్తుతం జి.వి.కె రెడ్డి వియ్యంకుడు తిక్కవరపు సుబ్బరామిరెడ్డి ఎన్నికలబరిలో నెల్లూరులో అడుగుపెట్టడంతో ప్రసన్న జిల్లాలో పునఃప్రవేశం చేశాడు. గతంలో సుబ్బరామిరెడ్డి దగ్గర నుండి పార్వతమ్మ, శీనయ్యలతో పాటు తన సొంత ఎలక్షన్ చేసుకొన్న అనుభవం ఆయనది. అవే కాకుండా ఆయన అన్ని విధాల సమర్ధుడే. ప్రజలతో సంబంధాలు నెరపడంలో దిట్ట. తన వద్దకు వచ్చిన వారిని సంతృప్తి పరచడంలో అనుభవజ్ఞుడు. చేపట్టిన పనిలో పూర్తిగా నిమగ్నమై అనుకొన్న ఫలితాన్ని ఆశించిన దానికంటే ఎక్కువ సాధించడంలో ఘటీకుడు. ప్రస్తుతం ప్రసన్న టి.యస్.ఆర్ ఎన్నికల పర్యవేక్షణ కోసం నెల్లూరొచ్చాడు. తనకున్న అన్ని పరిచయాలతో సుబ్బరామిరెడ్డి విజయానికి కృషిచేస్తున్నాడు. నాడు ఆ సుబ్బరామిరెడ్డిని విజయపథాన నడిపించిన ప్రసన్న నేడు ఈ సుబ్బరామన్నని కూడా విజయబాటలో నడిపిస్తాడని అటు మాగుంట అభిమానులు ఇటు తిక్కవరపు, గునపాటి ఆత్మీయులతో పాటు జిల్లా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# టీఎస్సార్‌ను గెలిపిద్దాం



భానుశ్రీ పిలుపు

మహిళా సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్‌పార్టీకే మహిళలు మద్దతు పలుకుతారని మాజీమేయర్ ఎన్.భానుశ్రీ పేర్కొంది. సోమవారం నెల్లూరు ఏ.సి.సెంటర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మహిళలను ఆర్ధికంగా నిలబెట్టిన కాంగ్రెస్‌కే మహిళలు మద్దతునిస్తారని, విశాఖపట్నం అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన టి.సుబ్బరామిరెడ్డిని ఎంపీగా గెలిపించుకుని నెల్లూరుజిల్లాను అదేస్థాయిలో అభివృద్ధి చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు రావుల జ్యోతి, దేవరాల అనూరాధ, మాజీకార్పొరేటర్ జరీనా సుల్తానాలు పాల్గొన్నారు.

# కళాకారులు నా ఆప్తులు... ఆత్మబంధువులు

## కళాబంధు టి.యస్.ఆర్.



*ఆయన కళలను ప్రేమిస్తాడు... కళాకారులను ప్రోత్సహిస్తాడు... కళారంగాన్ని ఆదరిస్తాడు. కళాకారులన్నా, కళారంగమన్నా ఆయనకెంతో అభిమానం. కళాకారులకు కూడా ఆయనంటే అంతకంటే వల్లమాలిన అభిమానం. ఒకరిపట్ల ఒకరికున్న అభిమానం ప్రస్ఫుటం కావడానికి అప్పుడప్పుడు కొన్ని కార్యక్రమాలు వేదికలవుతుంటాయి. ఈ నెల 24వ తేదీ గురువారం రాత్రి నెల్లూరులోని పురమందిరం ఒకరిపట్ల ఒకరికున్న ప్రేమాభిమానాలకు వేదికగా మారింది.*

నెల్లూరుజిల్లాలో వున్న కొన్ని వేలమంది కళాకారుల అభిమానానికి పాత్రుడైన ఆ కళాపోషకుడు, కళారాధకుడు నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్ధి టి.సుబ్బరామిరెడ్డి. కళారంగానికి టి.సుబ్బరామిరెడ్డి అందిస్తున్న సేవలగురించి వ్రాయాలంటే పెద్దగ్రంథమే అవుతుంది. తాను రాజకీయ, వ్యాపార ప్రస్థానం ప్రారంభించిన విశాఖపట్నంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆయన టి.సుబ్బరామిరెడ్డి లలితకళాపరిషత్‌లను ఏర్పాటు చేస్తూ కళామతల్లికి ఒక బిడ్డగా తన సేవలందిస్తున్నారు. ఇటీవలే నెల్లూరులో సైతం ప్రముఖ సినీనటుడు, ప్రజాప్రతినిధుల సమక్షంలో టి.సుబ్బరామిరెడ్డి లలితకళాపరిషత్ ఆవిష్కరణ జరగడం తెలిసిందే. అలాగే 10కోట్ల వ్యయంతో అత్యంత అధునాతన ఆడిటోరియం కూడా నిర్మిస్తానని చెప్పివున్నారు. సింహపురి కళారంగానికి ఆయన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా నెల్లూరు జిల్లాలోని అన్ని కళా, సాంస్కృతిక, సాహిత్య సంస్థలు గురువారం పురమందిరంలో ఆయనకు అభినందనసభ ఏర్పాటు చేసాయి. పురమందిరానికి విచ్చేసిన సుబ్బరామిరెడ్డికి కళాకారులు మేళతాళాలు, మంగలవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాకారులు ఆయనను ఘనంగా సత్కరించారు. కళాకారులనుద్దేశించి టీఎస్సార్ మాట్లాడుతూ రాజకీయం, వ్యాపారం వంటివి తన జీవితంలో ఒకెత్తయితే కళలు, కళాసేవా కార్యక్రమాలు మరో ఎత్తన్నారు. తన జీవితంలో అధిక సమయం కళారంగానికే కేటాయిస్తున్నట్లు చెప్పారు. కళాకారులు తనకు ఆత్మబంధువులని, కళల పట్ల తనకున్న అభిమానమే ఎంతోమంది కళాకారుల గుండెల్లో తనకు స్థానం సంపాదించిపెట్టిందన్నారు. ప్రజాప్రతినిధిగానే కాక కళాకారుల మంచిచెడులు తెలిసిన మనిషిగా కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మనిషికి ధనం శాశ్వతంకాదని, ప్రజల అభిమానం ముఖ్యమని, తాను మొదటినుండి కూడా పదిమందితో కలిసి పయనించడానికే ప్రాధాన్యత నిస్తానని అన్నారు. కళాసేవ, ఆధ్యాత్మిక చింతన తన జీవితంలో ఒక భాగమయ్యాయన్నారు. నెల్లూరుజిల్లా పేరెన్నికగన్న కళాకారులకు పుట్టినిగడ్డ అని, ఈ గడ్డమీద కళారంగాన్ని కాపాడేందుకు తనవంతు సహకారం ఎప్పుడూ వుంటుందన్నారు.

ఈ సభలో నెల్లూరు నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, సినీనటి వాణిశ్రీ, సినీరచయిత పరుచూరి వెంకటేశ్వరరావు, మాడుగుల నాగఫణిశర్మ తదితరులు పాల్గొని టీఎస్ఆర్ గుణగుణాలను ప్రస్తుతించారు. సభాప్రారంభానికి ముందు వివిధ కళాసంస్థల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అబ్బురపరచాయి. జిల్లాలోని అన్ని కళా సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు టి.ఎస్.ఆర్.ను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.








PDF Compressor Free Version



# తీకు నేను స్టార్...
# సుబ్బరామిరెడ్డి మనందరికీ స్టార్



## అభిమానులు, ప్రజలనుద్దేశించి మెగాస్టార్

హీరోలంటే వెండితెరమీద కనిపించేవాళ్లే కాదు... నిజజీవితంలో పదిమందికి మంచి చేసేవాళ్లు, స్టార్‌లంటే వెండితెర ఇలవేల్పులే కాదు... ఏ రంగంలోనైనా రాణించ గల సమర్థవంతమైన వ్యక్తులు. అటువంటి రియల్ హీరో, అటువంటి రియల్ స్టార్ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి రూపంలో మీ ముందున్నాడని రాజ్యసభసభ్యులు మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నాడు. ఇటీవల నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డికి మద్దతుగా ఆయన జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాడు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ మంచితనానికి, మానవత్వానికి, దానగుణానికి ఒక రూపం కల్పిస్తే అది సుబ్బరామిరెడ్డిలాగా వుంటుందన్నాడు. రాజకీయ నేతగా, పారిశ్రామికవేత్తగా, కళాపోషకుడిగా, ప్రోత్సాహకుడిగా ఆయన ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తు ఎదిగాడు. నా దృష్టిలో పదిమంది మంచికోరే మానవత్వమున్న వ్యక్తిగా, అంతకంటే ఎక్కువ ఎత్తులో వున్నారని ఆయనని ఉద్దేశించి చిరంజీవి వ్యాఖ్యానించాడు. రాజకీయాలలో విభిన్నవ్యక్తులు వున్నప్పటికీ సుబ్బరామిరెడ్డి లాంటి నాయకుడిని తమ ప్రతినిధిగా ఎన్నుకునే అవకాశం నెల్లూరుజిల్లా ప్రజలకు లభించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తన అభిమానులు ఒక సైన్యంలా టి.ఎస్.ఆర్ వెన్నంటి వుండి ఆయన విజయానికి కృషి చేయాలని చిరంజీవి పిలుపునిచ్చాడు.



రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న టి.సుబ్బరామిరెడ్డి



ఇటీవల ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడును నెల్లూరులోని లియో హోటల్‌లో జరిగిన అల్పాహారవిందు కార్యక్రమంలో సత్కరిస్తున్న జిల్లా కాకతీయ సేవాసమితి అధ్యక్షులు రావి మోహన్‌చౌదరి

## జగన్ సమక్షంలో...
# వైకాపాలోకి కొమ్మి



ఆత్మకూరు మాజీఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు 24వ తేదీ గురువారం ఉదయం గుంటూరు జిల్లాలో ఎన్నికల ప్రచారంలో వున్న వైయస్సార్ కాంగ్రెస్ అధినేత వై.యస్.జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నెల 25వ తేదీన ఆయన పార్టీలో చేరాలనుకున్నారు. అయితే ఆరోజు జగన్ సిబిఐ ఎదుట హాజరుకావాల్సి రావడంతో ఒకరోజు ముందుగానే కొమ్మి పార్టీలో చేరాల్సివచ్చింది. ఈమేరకు కొమ్మి లక్ష్మయ్య బుధవారం తన స్వగ్రామమైన పుల్లనీళ్లపల్లెలో అనుచరులు, ఆత్మీయులతో సమావేశం నిర్వహించి తన నిర్ణయాన్ని ప్రకటించారు. చాలారోజులక్రితమే వైయస్సార్ కాంగ్రెస్‌లో చేరడానికి సంసిద్ధమై, ఆ దిశగా ఏర్పాట్లు చేసుకున్నాడు. ఎట్టకేలకు 24వతేదీ అధికారికంగా జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్‌లో చేరాడు.

# అన్నదాతకు వెన్నుదన్నుగా...
## -- దొడ్ల డెయిరీ వార్షికోత్సవంలో టి.ఎస్.ఆర్ --



వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న టి.సుబ్బరామిరెడ్డి

ఈ నెల 20వ తేదీన నెల్లూరు రూరల్ మండలం దేవరపాలెంలోని దొడ్ల డెయిరీ ప్రాంగణంలో డెయిరీ 14వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడిరైతులు, ఏజంట్లతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్‌అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డి ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి రైతే వెన్నెముక అని, అలాంటి రైతులకు వెన్నుదన్నుగా నిలవడం తన ధ్యేయమన్నాడు. ప్రభుత్వం నుండి పాడి రైతులకు అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు తనవంతు కృషిచేస్తానన్నాడు. కేంద్రప్రభుత్వంతో పోరాడి నెల్లూరులో ఎఫ్‌ఎం రేడియో కేంద్రాన్ని నెలకొల్పుతానన్నాడు.

నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాట్లాడుతూ సుబ్బరామిరెడ్డిని నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించగానే ప్రభుత్వ మెడికల్ కళాశాల వచ్చిందని, ఆయన ఎంపీ అయితే ఇంకెన్ని ప్రాజెక్ట్‌లు వస్తాయోనన్నాడు.

సమావేశంలో ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, దొడ్ల డెయిరీ ఛైర్మన్ దొడ్ల శేషారెడ్డి, నెల్లూరురూరల్ కాంగ్రెస్ నాయకులు ఆనం విజయకుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సి.వి.శేషారెడ్డి, దొడ్ల డెయిరీ ఎం.డి సునీల్‌రెడ్డి, జనరల్ మేనేజర్ జి.వి.కె.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొడ్ల డెయిరీ యాజమాన్యం, రైతులు టీఎస్సార్‌ను ఘనంగా సత్కరించారు. రైతులతో టి.ఎస్.ఆర్ ఎంతో కలుపుగోలుగా మాట్లాడి వారితో కలిసిపోయాడు.

## పారిశ్రామికరంగంలో...
# నెల్లూరును నెంబర్‌వన్ చేస్తా!
## -- పద్మశాలీయుల ఆత్మీయ సమావేశంలో టీఎస్సార్ --



టి.ఎస్.ఆర్, వివేకాలను సత్కరిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

సోమవారం నెల్లూరు ట్రంకురోడ్డులోని సీఎంఆర్ షాపింగ్‌మాల్‌లో నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డికి మద్దతుగా పద్మశాలీయుల ఆత్మీయ సమావేశం జరిగింది. సీఎంఆర్ షాపింగ్‌మాల్, విశాఖపట్నం షోరూం అధినేత ఎం.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పద్మశాలీయులు పెద్దఎత్తున విచ్చేసి టీఎస్సార్‌కు తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికంగా నెల్లూరుజిల్లాను నెంబర్‌వన్‌గా నిలపడమే తన ధ్యేయమన్నాడు. పద్మశాలీయులకు నెల్లూరులో ఒక కమ్యూనిటీ హాల్‌ను నిర్మించడానికి కృషి చేస్తానన్నాడు. ఎన్నికల అనంతరం కేంద్ర చేనేత జౌళిశాఖ మంత్రిని నెల్లూరు తీసుకొచ్చి పద్మశాలీయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నాడు.

ఈ సందర్భంగా సీఎంఆర్ సంస్థల తరఫున సుబ్బరామిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, సీఎంఆర్ అధినేత మావూరి వాసు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.గజపతిరావు, ప్రధానకార్యదర్శి చక్రధారి, మోపూరు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎట్టెట్టా...?

రెడ్డా... ఈ మధ్య టివిల్లో పేపర్లో చూస్తుండా, రాజశేఖరరెడ్డి వెనకమాల వుండే తెల్లజుట్టాయన్ని సిబిఐవోళ్లు విచారించారట నిజమేనా...? అవును నిజమే. ఇప్పటికి రెండుసార్లు పిలి చారు ఇవ్వాళోరేపో మళ్లీ పిలుస్తారంట, ఇప్పుడు నీకా విషయంతో ఏం పన్రా...? అది కాదయ్యా మనూరికి ముఖ్యమంత్రి కాక మునుపు రెండు మూడు పారలు ఆ రెడ్డొచ్చాడు. అప్పుడు కాఫీలూ, టీలూ ఈ తెల్ల జుట్టాయనే తెచ్చేవోడు, ఆ తరువాత రెడ్డి ముఖ్యమంత్రయిన తరువాత ఈయన్ని పేపర్లలో ఫోటోలలో చూడ డమే తప్ప ఒక్కసారి కూడా ముఖ్య మంత్రితో మనూరికి రాలేదు, అట్టాం టోడికి పెద్దోళ్ల ఇసయాలు తెలుస్తా యంటావా...?

పిచ్చోడా... అసలు కథ చెప్తా విను. ఈ తెల్ల జుట్టాడి పేరు సూరీడు. రాజశేఖరరెడ్డి నిద్రలేవక ముందే ఆయన వాకిలి ముందుంటాడు మళ్లీ ఆయన తలుపు మూశాకే వీడు ఇంటికి వెళ్లేవాడు. ముఖ్యమంత్రిగా రాజశేఖర రెడ్డి జిల్లాలకు, గ్రామాలకు వెళ్లినప్పుడే వీడికి రెస్టు. ఆయన వూళ్లో లేని రోజు వీడికి పండగ. ఉదయం నుండి మధ్యాహ్నందాకా పైరవీలు, మధ్యా హ్నం నుండి రాత్రిదాకా పేకాట. ఇది వీడి నిత్యకృత్యం. అయితే రాజ శేఖరరెడ్డి సెక్రటరియట్‌లో వున్న ప్పుడు మాత్రం వీడు ఆయనతోనే వుండేవాడు. డిజిపి స్థాయికల పోలీ సాఫీసర్ల దగ్గర నుండి చీఫ్ సెక్రటరి స్థాయిగల ఐ.ఎ.ఎస్ అధికారుల వరకూ అందరూ సూరీడుకి పరిచ యస్థులే. రాజశేఖరరెడ్డి "ఆత్మ" మిత్రుడు కె.వి.పి రామచంద్రరావుతో జరిపే వ్యక్తిగత సంభాషణల సమ యంలో సైతం వాడు వైయస్ ప్రక్కనే వుండేవాడు. రాజశేఖరరెడ్డి వార సుడిగా నేడు ప్రజలముందుకొచ్చిన జగన్‌రెడ్డికి తెలియని విషయాలు సైతం ఎన్నో వాడికి తెలుసు. అందుకే సి.బి.ఐ వీడిపై కన్నేసింది. వైయస్ ఆత్మగా పేర్కొనే కె.వి.పితో సహా వైయస్.కుటుంబం జరిపిన లావా దేవీలన్నీ బయటకులాగే ప్రయత్నం చేస్తోంది. తన తండ్రి పరిపాలనలో "సూరీడు" రాజ్యం సాగించినతీరు తెలుసుకున్న జగన్‌రెడ్డి వీడిని దూరంగా పెట్టాడు, అందుకే వీడి ప్పుడు ఆ కుటుంబాన్ని రోడ్డుకీడ్చ డానికి సిద్ధమయ్యాడు. సిబిఐకి అనుకూలంగా అప్రూవర్‌గా మారి, వున్నవిలేనివి చెప్పడానికి సిద్ధపడ్డాడు. విశ్వసనీయతకు ప్రాధాన్యతనిచ్చే రాజశేఖరరెడ్డి ప్రక్కన చేరిన ఆత్మలు, పరమాత్మలు ఏస్థాయిలో తమ విశ్వాసాన్ని చూపిస్తున్నారో చూడ్రా...!

ఎట్టెట్టా...!

# కదంబం

## జలధి

కందుకూరి శ్రీరాములు
హైదరాబాద్. 9440119245.

అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తున్న సరస్వతిని
ఎలా కనబర్చేది?
రాతిపొరకింద భూమిపొరల్లో పెళ్ళుబుకుతున్న
జలజలను ఎలా ఉత్పాదించేది?
నరాల్లో గింగిరీలు కొడుతున్న
అగ్నిసర్వత రక్తపోటును ఏ పరికరముతో చూపెట్టేది?
శాంతిగా దయగా జాలిగా ప్రేమగా
ఉండనుకుంటాం వాతావరణం
సద్యూాటల్లో సరసన్యాసాల్లో రసరాగసుధల్లో
నెలవంకల ఊయలూగుతూ తేలియాడుతుంటాం!
ఒక్కసారి అకస్మాత్తుగా
భూకంప ప్రకంపనల్ని విని చూసి
భయకంపితులమవుతాం! గుడ్లు తేలేస్తాం!
కష్టాలను కడతేర్చే
కనపడని సరస్వతి ఎక్కడ దాక్కుందో తెలియదు
పుట్టుకను తిట్టుకుంటాం! బతుకుని నిలదీస్తాం!
పరిసరాల్ని అసహ్యించుకుంటాం!
ప్రకృతిని వికృతంగా చూస్తాం!
పచ్చని పొలాల మేధస్సు సొంపిత్వం
భావం రసం ధ్వని గాలి నీరు నిండాలేక
ఎడారైపోతుంది.
భూమ్మీద దున్నుతున్న హలాలు ఆగవు
కాగితమ్మీద రాస్తున్న కలాలు ఆగవు
ప్రకృతి పని ప్రకృతిది - మనిషి పని మనిషిది
దేని పని అది చేసుకు వెళ్ళటమే సహజగుణం
నాలో ప్రవహించే నా సరస్వతి నా సహజగుణం
మాట్లాడుతూ రాస్తా చదువుతూ వింటూ కంటూ
కావే - పైకే కదలదది
నా సరస్వతిని ఎలా కనబర్చేది? ఎలా వినబర్చేది?

# పైలట్ ప్రాజెక్ట్‌గా ఓదార్పుయాత్ర


## గల్పిక

ఐవి అంబి 20-420 మున్సిపల్ కార్పొరేషన్ ముందుదోసులకు ప్రసిద్ధిగాంచిన నెల్లూరు మహానగరం. వి.ఆర్. హైస్కూల్ ప్రాంగణం. ప్రస్తుతం జరుగుతున్న ఉపఎన్నికల నేపథ్యంలో టీవీ 10.5 ఛానెల్ వాళ్ళు మూడు ప్రధానపార్టీల అభ్యర్థులతో, ఆ పార్టీల అభిమానులతో చర్చావేదిక నిర్వహించారు. కాంగ్రెస్ తరఫున పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ, టి.సుబ్బరామిరెడ్డి, తెలుగుదేశం తరఫున చంద్రబాబునాయుడు, వంటేరు వేణుగోపాలరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ తరఫున వై.యస్.జగన్మోహనరెడ్డి, మేకపాటి రాజమోహనరెడ్డి తమతమ స్థానాల్లో వున్నారు. ప్రేక్షకుల గ్యాలరీలో [illegible] ఆనం వివేకానందరెడ్డి(62+), ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, వివిధ రాజకీయపక్షాల నేతలు, ప్రముఖులు, ప్రజలు పెద్దసంఖ్యలో విచ్చేసివున్నారు.

టీవీ 10.5 ప్రతినిధి భానుప్రకాశ్ చర్చను ప్రారంభిస్తూ... బొత్స సత్యనారాయణ గారూ... సిరు చెప్పండి... అసలు ఉపఎన్నికలు ఎందుకొచ్చాయంటారు?

[illegible]

* * * * *



# గూడూరు వార్తలు

## సాంస్కృతిక సమ్మేళనం రాష్ట్రస్థాయి నాటికల పోటీలు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సాంస్కృతిక సమ్మేళనం సభ్యులు

గూడూరు సాంస్కృతిక సమ్మేళనం 69వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 24 నుంచి 27 వరకు రాష్ట్రస్థాయి సాంఘిక నాటికల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ కమిటీ తెలియజేసింది. 19వ తేదీ ఆ సంస్థ అధ్యక్షులు సిద్దారెడ్డి జనార్ధనరెడ్డి స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో సంఘ కార్యదర్శి కొత్తపల్లి మునిగిరీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ నాటిక పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో 15లక్షల రూపాయలు శాశ్వతనిధి ఏర్పాటుచేసి, వచ్చే వడ్డీ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలకు 40వేలరూపాయలు బహుమతుల కింద కేటాయించినట్లు తెలిపారు. టీవీల వల్ల కళారంగం కాస్త దెబ్బతిని, ఆదరణ తగ్గిపోతున్న ఈ దశలో ప్రజలే ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించి సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పెళ్లేటి శాతారామిరెడ్డి పేర్కొన్నారు. నాటక విభాగ వ్యవహారం జానా శివయ్య మాట్లాడుతూ ఈ నాటికల్లో పాల్గొనే కళాకారుల్లో సినీకళాకారులు కూడా ఉన్నారని తెలిపారు. సమావేశంలో సోమిశెట్టి దేందురామయ్య, ఎ.శివసుబ్రహ్మణ్యం, అర్జునరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ వర్ధంతి వేడుకలు

దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను సోమవారం గూడూరులో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాతబస్టాండ్ సెంటర్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంటా శ్రీనివాసులురెడ్డి, దువ్వూరు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ నాడు ప్రధానిగా ఉన్న సమయంలో యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసం కంప్యూటర్ ఇతర రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించడం వలన అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు గౌడ్, హరి, వెన్నెల, విక్రం, రాఘవేం[illegible] పాల్గొన్నారు.

## ఆదిశంకరా కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం కోలాహలంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అధినేత వంకి పెంచలయ్య మాట్లాడుతూ తమ కళాశాల నుండి ఇంజనీరింగ్ విద్యను పూర్తిచేసుకొని పలు రంగాలలో విజేతలుగా నిలిచినందుకు గర్వంగా ఉందన్నారు. అనంతరం కళాశాల సంచాలకులు ఎవివిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో సాంకేతిక విద్యను అభ్యసించి నేడు కార్పొరేట్ రంగంలో, ప్రభుత్వ ఉన్నతస్థానాలలో ఉన్న పూర్వ విద్యార్థుల అనుభవాలను, జ్ఞాపకాలను పంచుకోవడానికి, కళాశాల అభివృద్ధికి ఉపయోగపడే సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

సమావేశంలో పూర్వవిద్యార్థుల సమన్వయకర్త డా.ఎల్.శాస్త్రి, ప్రిన్సిపాల్స్ ఎం.భాస్కరరావు, ఎం.బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఆర్.కొండాల, కె.ధనుంజయ, రాజేంద్ర, కె.సురేష్ ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పూర్వవిద్యార్థులకు జ్ఞాపికలు బహూకరించారు.

## తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించండి

దివిపాళెం పంచాయతీలోని చవలపాళెం గిరిజనకాలనీకి చెందిన పలువురు తమకు సక్రమంగా తాగునీటి వసతి లేకపోవడంతో ఈ వేసవిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

అలాగే విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ఈ వేసవిలో వీధిలైట్లు లేకపోవడం వలన అరుదుగు [illegible] రాత్రివేళల్లో ఇళ్లకు వెళ్లాలన్నా తాము విషపురుగుల భయంతో ఆందోళన చెందుతున్నామన్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గిరిజనులు డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

PDF Compressor Free Version



# కామితార్థ ప్రదాయిని కామాక్షమ్మ బ్రహ్మోత్సవాలు

జిల్లాలో చారిత్రక ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం జొన్నవాడలో కొలువైన మల్లికార్జునస్వామి, కామాక్షమ్మల బ్రహ్మోత్సవాలకు ఈనెల 11 రాత్రి అంకురార్పణ జరిగింది. 12 ఉదయం 8.30గంటలకు ధ్వజారోహణ కార్యక్రమంలో గణపతి పూజ, కలశస్థాపన, పుణ్యాహవచనం, హారతి, ధ్వజస్తంభశుద్ధి, బేరిపూజ జరిపి దేవతలకు ఆహ్వానం పలికారు. రాత్రి తిరుచాఉత్సవంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. 13న శేషవాహనోత్సవంలో మల్లికార్జునస్వామి కామాక్షమ్మల ఉత్సవ మూర్తులు పుష్పాలంకరణంలో కనువిందు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మేనకూరు ఆదిశేషారెడ్డి కుటుంబం వ్యవహరించారు.


మల్లికార్జునస్వామి కామాక్షితాయిల కల్యాణోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్

14న అమ్మలకన్న అమ్మ కామాక్షమ్మ, మల్లికార్జునస్వామి తిరుచాఉత్సవంలో పురుషామృగంపై కొలువైనారు. 15న సింహవాహనంపై గంగ, మల్లికార్జున స్వామి, కామాక్షితాయి అమ్మవార్లను ఆలయ అర్చకులు శ్రీశైలం కృష్ణమూర్తిశర్మ విభిన్న పుష్పాలతో విశేషరీతిలో అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. 16న వేదమంత్రోచ్ఛారణల నడుమ హంస వాహనంపై జరిగి గ్రామోత్సవంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

17న తిరుచ్చి ఉత్సవం అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, రాత్రి, రావణసేవ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా చెవిరెడ్డి రామ సుబ్బారెడ్డి, పలగాని దశరథరామిరెడ్డి, అడపాల శంకర్‌రెడ్డి వ్యవహరించారు. 18 ఉదయాన గిన్నెభిక్ష ఉత్సవం, రాత్రి వెండినంది సేవ జరిగాయి. బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన రథోత్సవానికి ఎక్కడెక్కడి నుంచో వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు. రోజా, మల్లె పూలమాలలతో అలంకృతులైన గంగ, మల్లిఖార్జునస్వామి, సమేత కామాక్షితాయి రథంపై కొలువై మేళతాళాలతో వైభవంగా జొన్నవాడ పురవీధుల్లో విహరించారు. ఆలయ ఇ.ఓ వేగూరు రవీంద్రరెడ్డి పర్యవేక్షించగా, సిఐ సాంబశివరావు, ఎస్సై వెంకటేశ్వర్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బెంగుళూరుకు చెందిన బేతిరెడ్డి త్రినాథ్‌రెడ్డి, సుప్రజమ్మలతో పాటు జె.వి.రెడ్డి, ఆయన అన్న కుమారుడు కోదండరామిరెడ్డిలు వ్యవహరించగా దగదర్తికి చెందిన గోగుల వెంకయ్యయాదవ్ ఆలయంలో వైవిధ్యంగా పుష్పాలంకరణ చేయించారు.

20వ తేదీ ఉదయాన దేవాదాయ శాఖాధికారులు యానాదిశెట్టి, రవీందర్‌రెడ్డి కల్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాలు తీసుకురాగా, ఉభయకర్తలు రవీంద్రరెడ్డి, సంధ్య దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. శోభాయమానంగా అలంకరించిన మల్లిఖార్జునస్వామి కామాక్షమ్మలకు అర్చకులు వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాలతో కన్నులపండువగా కల్యాణోత్సవం నిర్వహించారు. రాత్రి విద్యుద్దీప కాంతులతో పెన్నానదిలో జరిగిన మల్లికార్జునస్వామి కామాక్షితాయిల తెప్పోత్సవం నయనానందకరంగా సాగింది.

కాంగ్రెస్‌కు...

# పల్లెల్లో అనూహ్య స్పందన


నామినేషన్ దాఖలు చేస్తున్న ఉదయగిరి కాంగ్రెస్ అభ్యర్థి కంభం విజయరామిరెడ్డి

ఉదయగిరి మండలంలోని కొండ కింద పల్లెల్లో కంభం విజయరామిరెడ్డి ప్రచార పర్యటనకు అనూహ్యస్పందన లభించింది. ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా కంభం, అయ్యవారిపల్లి, జీ చెరువుపల్లి, బండగానిపల్లె, లింగారెడ్డిపల్లె తదితర గ్రామాలలో పర్యటించి తన్ను ఆశీర్వదించాల్సిందిగా ప్రజలను కోరాడు. గతపాతిక సంవత్సరాలుగా మీతోనే వుంటూ రాజకీయాలు చేస్తున్నానని, ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా మీముందుకొచ్చానని, ఓటువేసి గెలిపించాలని ఆయన కోరాడు. ఓడినా, గెలిచినా ఉదయగిరిలోనే ఉంటూ అందరికీ అందుబాటులో వున్నానని అన్నాడు.

ఉదయగిరిదుర్గం పర్యాటకకేంద్రంగా అభివృద్ధి చెందాలంటే పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి తిక్కవరపు సుబ్బరామిరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి కంభం విజయరామిరెడ్డిల కాంబినేషన్‌తోనే సాధ్యమన్నాడు మండల మాజీ అధ్యక్షుడు ఎస్‌కె షబ్బీర్. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చూసానని, ఎంతో మంది రాజకీయ నాయకులతో కలిసి పనిచేసానని, అయినా కంభంలాంటి మంచి వ్యక్తిని చూడలేదన్నాడు. ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికావటం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా పేర్కొన్నాడు.

జిల్లా పరిషత్ మాజీ ఛైర్మెన్ చెంచల్‌బాబుయాదవ్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి జరగాలంటే కంభం, తిక్కవరపులకు మనం విజయంచేకూర్చాలని ప్రజలకు పిలుపునిచ్చాడు. కాంగ్రెస్ మండలనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అభిమానం వరదై.. ఆత్మీయత ప్రవాహమై...



- ఇందుకూరుపేట పల్లెల్లో టీఎస్ఆర్‌కు జననీరాజనం
- మా బిడ్డ వచ్చాడంటూ గుండెలకు హత్తుకున్న గ్రామాలు

నేను మీ బిడ్డను... ఈ గడ్డ నుండే వెళ్లాను... ఈ గడ్డకున్న శక్తి ఏపాటితో దేశం నలుమూలలా చాటాను. ఇప్పుడు ఈ గడ్డన పుట్టిన బిడ్డగా మీ ఊరికొచ్చాను. మీ ఇంటికొచ్చాను. మీ ఆశీస్సులు కోరుతున్నానని టి.సుబ్బరామిరెడ్డి అడుగుతుంటే పల్లెలకు పల్లెలే కదులుతున్నాయి. ప్రతిఒక్కరి మనసులు కరుగుతున్నాయి. మా సుబ్బరాముడిని గెలిపించుకుంటామంటూ ప్రతిపల్లె నినదిస్తోంది. ప్రతిక్షణం పదిమందికి సాయంచేసే చేతులు తమ ముందు నిలబడి ఓటును కోరుతుంటే ప్రతిఒక్కరి హృదయం ద్రవిస్తుంది.

సోమవారం ఇందుకూరుపేట మండలంలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాత్రి జగదేవిపేట గ్రామంలో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ నన్ను మీ బిడ్డలాగా దీవిస్తే జీవితాంతం మీ బిడ్డగానే సేవలందిస్తానన్నాడు. ఇది నా జన్మభూమి. ఈ నేల అభివృద్ధికి నేను సాయశక్తులా కృషిచేస్తాను. ధనం, అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. మన మంచితనమే పదికాలాలపాటు ప్రజలగుండెల్లో నిలువుతుందన్నాడు. ఇది నేను పుట్టి పెరిగిన ఊరు. ఇక్కడ చెట్టు పుట్ట... అన్నీ నాకు గుర్తే. నా ఊరి ప్రజలు నా వెన్నంటి వుంటే అదే కొండంత ధైర్యంగా పోరాడుతానన్నాడు. తమ తాత తిక్కవరపు సుబ్బరామిరెడ్డిని, తన తండ్రి తిక్కవరపు బాబురెడ్డిని ఈ గ్రామ ప్రజలు ఎంతగానో అభిమానించేవారన్నాడు. విశాఖపట్నంలో ఒక్కసారి అవకాశం వస్తే విజయనగరం రాజులనే ఓడించానని, నెల్లూరులో కూడా తనకు అలాంటి అవకాశమివ్వాలన్నాడు. జగదేవిపేటలో జె.కె.రెడ్డి, జె.యస్.రెడ్డి, వారి తల్లిదండ్రులు రంగారెడ్డి, కామేశ్వరక్కలు తనకు ఎంతో ఆత్మీయులని చెప్పారు.

## ఆకర్షించిన సంజయ్ ప్రచారం



ప్రముఖ పారిశ్రామికవేత్త జి.వి.కె.రెడ్డి తనయుడు జి.వి. సంజయ్‌రెడ్డి తన మామ సుబ్బరామిరెడ్డి తరపున చేస్తున్న ప్రచారం ప్రతి ఒక్కరినీ కదిలిస్తుంది. జి.వి.కె. కుటుంబ సభ్యులు ఏరోజు ఊరికొచ్చినా పదిమందికి సాయం చేయడమే దినచర్యగా పెట్టుకుంటారుగాని, ఇంకొకరిని సాయం అర్థించరు. కాని ఈ ఎన్నికలలో తన మామను గెలిపించాలంటూ జి.వి. సంజయ్‌రెడ్డి చేస్తున్న ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా మారింది. టీఎస్సార్ స్వగ్రామమైన జగదేవిపేటలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో విజయవాడ ఎంపీ లగడపాటి రాజగోపాల్, సి.వి. శేషారెడ్డి, దేగపూడి శ్రీనివాసులురెడ్డి, అబ్బయ్యరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వెంకటశేషయ్య, పి.చెంచుకిషోర్, వేఋంబాక సదాశివరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీరామాంజనేయ ఆలయంలో టీఎస్సార్ పూజలు నిర్వహించారు.


జక్కా కామేశ్వరమ్మతో టి.యస్.ఆర్.


రోడ్‌షోలో ప్రసంగిస్తున్న సుబ్బరామిరెడ్డి, పక్కన జి.వి.సంజయ్‌రెడ్డి, లగడపాటి


మహిళల సమస్యలు వింటున్న టి.యస్.ఆర్.

## మేషం



అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఆర్థిక ఇబ్బందులను సమస్యలను ధైర్యంగా ఎదు ర్కొంటారు. వృత్తి ఉద్యోగాలలో మరికొంత బాగుంటుంది. ఆదాయం కూడా బాగుంటుంది. వ్యాపార భాగస్వామ్య అవకాశాలు, పెట్టుబడి అవకాశాలు లభిస్తాయి. మరియు వ్యాపారస్థులకు ఆదాయం బాగుంటుంది. యువకులకు ఒక సరిస్థితో ఇబ్బందులుంటాయి. అనుకున్న పనులు వన్నన్ చేస్తూ సాగుతాయి. పెద్దమొత్తంగా లభిస్తాయి.

## వృషభం



కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2పాదాలు

వృత్తి వ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. కొత్త పెట్టుబడి అవకాశాలు, కొత్త వ్యాపార ప్రారంభాలు జరు గవచ్చు. విమర్శలను ఓర్పుతో ఎదుర్కొంటారు. పెట్టుబడుల మీద లాభాలుంటాయి. రాబోవు అవసరాలకు ముందుగా పనులను సమకూర్చు కొనే ప్రయత్నాలుంటాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగి అధికార వర్గ అభిమానాన్ని చూరగొంటారు.

## మిథునం



మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

వృత్తివ్యాపారవృద్ధి అవకాశాలు, ప్రయత్నాలకు అటంకాలు పోటీ ఉంటుంది. ఆశించిన ఆదాయం ఉండదు. ఖర్చులు బాగా పెరుగుతాయి. ఆర్థిక లోటు వ్యవహారాలలో బంధువులు సన్నిహితులు మీదిపెట్టి వస్తుంది. వ్యాపార, పారిశ్రామిక, ఉద్యోగవర్గాలకు అధి కార యంత్రాంగము వల్ల సమస్యలు కలుగగలవు. గృహమార్పులు వస్తువాహన రిపేర్లుండగలవు.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష

వృత్తివ్యాపారాలలో కొంతమేరకైన మార్పుండి ఆదాయం పెరుగుతుంది. దీపాలెట్టుచేయడం, కొత్త వ్యాపారాలలో పెట్టుబడి పెట్టడంవంటి అవకాశాలు దొర కుతాయి. ఆర్థికవ్యవహారాలలో కుటుంబవ్యవహారాలలో వృధవ్యయాలు జరుగుతాయి. షేర్లమీద లాభాలు, బంధుమిత్రులకు ఏదో ఒక రూపంలో సహాయం చేస్తారు. గాంధుముఖ్యుల పిల్లలకు అనారోగ్య బాధలుంటాయి.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

వృత్తివ్యాపారాలలో ఇబ్బందులను అధిగమించి అభి వృద్ధిపై సాగుతారు. ఆదాయం సంతృప్తికరం. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. గృహోపకరణాలు, వరికరాలు యంత్రాలుకొనడం, పెట్టుబడులమీద లాభాలు, తులపెట్టిన పనులకు వనరులు, బ్యాంకు ఋణాలు పొందడం జరుగు తుంది. ఉద్యోగులు, అధికారులు సమర్థవంతంగా బాధ్య తలు నెరవుతూ గుర్తింపు పొందుతారు.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

కుటుంబ, ఆర్థిక సమస్యలు పరిష్కారానికి వస్తాయి. వృత్తివ్యాపారంగాలలో పెరుగుదల ఆదాయవృద్ధి ఉం టుంది. కొన్ని నిర్ణయాల విషయంలో ఇతరుల ఋషిన్ని కష్టందారి పట్టించే అవకాశమున్నది. బంధుమిత్రులను కలుసుకొనడం, శుభకార్యాలలో పాల్గొనడం జరుగు తుంది. ఉద్యోగవర్గాలకు అధికారిక అదనపు బాధ్యతలు పైనబడగలవు. ముఖ్య అవసరానికి ఋణందేస్తారు.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది 25.05.2012 నుండి
తేది. 31.05.2012 వరకు.

ఈవారంలో వృషభంలో రవిబుధగురుకేతుశుక్రులు. కర్కాటకసింహకన్యారాశులలో చంద్రుడు. సింహంలో కుజుడు, కన్యలో శని, వృశ్చికంలో రాహువు సంచరిస్తారు.

## పంచాంగము:

తేది 27 ఆదివారము గురుమౌఢ్య సమాప్తి.
తేది 28 సోమవారము కర్తరి సమాప్తి.
తేది 31 గురువారము శుక్రమౌఢ్యమి ప్రారంభం.

ముహూర్తములులేవు.

### జ్యేష్ఠమాస శుక్లపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 25 | శుక్ర | చవితి | ఉ॥గం.9.52ని॥ |
| తేది. 26 | శని | పంచమి | ఉ॥గం.10.13ని॥ |
| తేది. 27 | ఆది | షష్ఠి | ఉ॥గం.10.03ని॥ |
| తేది. 28 | సోమ | సప్తమి | ఉ॥గం.9.23ని॥ |
| తేది. 29 | మంగళ | అష్టమి | ఉ॥గం.8.18ని॥ |
| తేది. 30 | బుధ | నవమి | ఉ॥గం.6.47ని॥ |
| | పిదప | దశమి | రా॥గం.5.08ని॥ |
| తేది. 31 | గురు | ఏకాదశి | రా॥గం.2.51ని॥ |

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

చేపట్టిన పనులకు ఇబ్బందులు ఏర్పడగలవు. వృత్తి వ్యాపారరంగాలలో మంచి అవకాశాలు లభించగలవు. వ్యాపారవర్గాలలో పోటీ వల్ల మీరు నష్టపడవచ్చును. అను కోని అదనపు ఖర్చులుంటాయి. మధ్యే ఆదాయంపై అసం తృప్తి ఉంటుంది. యువకులకు ఉద్యోగంతో పేరొలం టాయి. అనవసర విషయాలకు దూరంగా ఉండండి. పెద్ద పెట్టుబడులు పోటీల విషయంలో పునరాలోచన చేయండి.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

అనవసర ఖర్చులు, తప్పనిసరి చెల్లింపుల వల్ల మీ అభివృద్ధికి ఆటంకము కాగలదు. అయితే ఆదాయము సంతృప్తికరంగా ఉంటుంది. అనుకున్న పనులు అతిగా చిన్నన్ పెరుగుతాయి. ఉద్యోగులు అధికారులు ఎంత కష్ట పడినా పై అధికారులను సంతృప్తిపరచలేరు. ఉద్యోగ ప్రయత్నాలలో అవకాశాలు లభించగలవు. వృత్తివ్యాపా లలో అధికారుల తనిఖీల వలనవస్తే సమస్యలుంటాయి.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

చేపట్టిన పని సక్రమంగా జరుగుతాయి. వృత్తి పరంగా అవకాశాలు ఆదాయం తృప్తికరం. వ్యాపార వర్గాలకు పోటీదారుల వల్ల అవకాశాలు తప్పిపోవచ్చును మరియు ఆదాయం.సామాన్యం.ఆత్మీయులకు బంధు వర్గానికి అనారోగ్య బాధలుంటాయి. కుటుంబఖర్చులు, వలుకుబడికై ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. పెట్టుబడి రంగాలు, షేర్లలో ఆశించిన లాభాలుండవు.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆర్థిక అంచనాలలో వ్యత్యాసాలుండి ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. అవసరాలకు ఋణం చేయవలసివస్తుంది. ఆర్థికలావాదేవీలందు మేలీలు జాగ్రత్తలు, వాహనాలు నడిపేవారు, యంత్రా లలో కరెంట్ పనులతో ఉండేవారు మెలకువగా ఉండాలి. పెద్ద పెట్టుబడులమీద లాభాలు లభిస్తాయి. శుభకార్య ప్రయత్నాలలో అనుకూల సంకేతాలుంటాయి.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

విలువైన వస్తువులు, గృహోపకరణాలు సమకూర్చు కొంటారు. వృత్తిపరంగా పనితీరుత ఉండి ఆదాయం పెరుగుతుంది. రావలసిన బాకీలు, బ్యాంకు ఋణాలు లభిస్తాయి. వ్యాపారవృద్ధికి కొత్త నిర్మాణాలకు ఆదా యం బాగుంటుంది. ఉద్యోగులకు పనిభారం పెరుగు తుంది మరియు తమపై అధికారులతో సఖ్యత బాగుం టుంది. శుభకార్యాలు విందులలో పాల్గొంటారు.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఒక నిర్దిష్ట పద్ధతి ప్రణాళిక ద్వారా చేపట్టిన పను లను నెరవేర్చుకొంటారు. వృత్తివ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. ఆకర్షణలు, అవసరాల రీత్యా ఋణాలు పొందుతారు. కుటుంబసభ్యులందరికి అనారోగ్య బాధ లుంటాయి. గృహమార్పులు, క్రొత్తవస్తువులను ఇంటికి సమకూర్చుకొనడం జరుగుతుంది. అనవసర విషయా లలో తలదూర్చకండి. భూటుగా ఎదుర సమాధానాలిస్తారు.

## రైతులకు భూములు అప్పగించాలి

సెజ్‌లో కోసం రావడ్లపాడు వద్ద సేకరించిన భూములను తిరిగి రైతులకు అప్పగించేలా పోరాటం చేస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈనెల 21న తేదిన ఇనమడుగులో జరిగిన కార్యకర్తల సమావేశంలో పేర్కొ న్నారు. భూములు రైతులకు ఇచ్చేలా అంద రం చేయడమని తెలిపారు. కిసాన్‌సెజ్ భూముల విషయంలో జగన్ అవినీతి బయటపడిందని, ఒకే వ్యక్తిపై దేశచరిత్రలో సిబిఐ మూడు కేసులు దాఖలు చేయడం ఇదే ప్రథమమని అన్నారు. అవినీతిపరుని పార్టీలోని మేకపాటి లబిస్తికి వ్యతిరేకంగా పనిచేస్తానవడం హాస్యాస్పదంగా వుంద న్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయ కులు పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటిని గెలిపిద్దాం


పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వైయస్సార్ పై అభిమానంతో తన యం.పి పదవిని తృణప్రాయంగా ఎంచి త్యాగం చేసిన వ్యక్తి మేకపాటి రాజమోహన్‌రెడ్డి అని పేర్కొ న్నారు డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్. నగరంలోని 2వడివిజన్‌లో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి తరపున నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి అనిల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 108, 104 ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ వంటి వైయస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వాటిని అమలు చేయడం ఒక్క జగనన్నకే సాధ్యం అని, అందుకు అందరూ నిలిచే మేకపాటి రాజమోహన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన మీదుం దన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు ముక్కాల రవీంద్రనాథ్, పి.రూప్‌కుమార్ యాదవ్, తిక్కల వెంకారెడ్డి, పి.మధుసూదన్‌రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## ఎన్నికలకు అనర్హుడవటం ఖాయం


వైయస్సార్ దోచుకున్న ధనంలో వాటా ఇమ్మని కాంగ్రెస్ అడిగితే జగన్ తిరస్కరించాడని, దాంతోనే వైయస్సార్సీపీ ఆవిర్భ వించిందని టీడీపీ ఎమ్మెల్యే దేవినేని ఉమ పేర్కొన్నారు. ఆయన కావలిలోని టీడీపీ కార్యాలయంలో ఈనెల 21న జరిగిన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ వత్తిడితోనే వైయస్సార్ లక్షల కోట్లు దోచిపెట్టారని, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫెరా, మనీ ల్యాండ రింగ్, ఈడీ కేసుల్లో అవినీతి చేసినట్లు రుజువైతే జగన్ 6 సంవత్స రాలు ఎన్నికల్లో పోటీకి అనర్హుడవుతాడని అన్నారు. అవినీతి నిరోధకచట్టం కింద వైయస్సార్‌కు శిక్షపడాలని సిబిఐ కోర్టు ఛార్జ్ షీటులో వుందని తెలిపారు. సామాజిక న్యాయమంటూ పార్టీని స్థాపించిన చిరంజీవి ఒక రాజ్యసభ సీటు, రెండు మంత్రి పద వులకోసం సోనియా పాదాలవద్ద పార్టీని తాకట్టు పెట్టాడని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో పట్టణాధ్యక్షుడు మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గుత్తికొండ కిషోర్, టీడీపీ నాయకులు గాదంశెట్టి వేణుగోపాల్, మేదకొండ సుకుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరూ ఓటు వేయాలి

ఉపఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పేర్కొ న్నారు. బుధవారం నెల్లూరు ఏ.సి. సుబ్బారెడ్డి స్టేడియం ఆవరణలో వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని మాట్లా డారు. పట్టణ ప్రాంతాల ఓటర్లు గ్రామీణ ప్రాంత ఓటర్లకంటే తక్కువశాతం ఓటు హక్కును వినియోగించుకోవడంతో తక్కువ శాతం పోలింగ్ జరుగుతుందని అభి ప్రాయపడ్డారు. నగర, పట్టణ ప్రాంతాల ఓటర్లు విజ్ఞతతో స్వచ్ఛందంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ అంజనేయులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వధువు కావలెను — పెళ్ళి సంబంధాలు — వరుడు కావలెను



1. 1985 జనవరి 10 జననం, ఎత్తు 5'10". చదువు బి.టెక్(ఇ.సి.ఇ) హైదరాబాద్. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (టెక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్). జీతం నెలకు 30.000/-. ఆస్తివిలువ 10లక్షలు. ఉన్నతమైన రెడ్డి మధ్యతరగతి రైతు కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
2. 1976 మే 10 జననం. ఎత్తు 5'8". చదువు యం.డి(ఫిజియాలజీ) రష్యా, యం.డి(యస్.పి.యం) సి.యస్.ఐ. కామినేని హాస్పిటల్, కాలేజ్ హైదరాబాద్. ఉద్యోగం ఒ.యన్.జి.సి., కార్పొ ఆఫీస్, కర్నాల్ మెడికల్ ఆఫీసర్. ఆస్తిపాటా 3కోట్లు. స్వస్థలం చిత్తూరుజిల్లా ప్రస్తుతనివాసం విశాఖపట్నం. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం.
3. 1985 మార్చి నెల 10 జననం. ఎత్తు 5'8". చదువు బి.కాం. వృత్తి వ్యాపారం, రియల్‌ఎస్టేట్స్ మరియు స్టీలు మనీలెండింగ్) స్వస్థలం నెల్లూరుజిల్లా, ప్రస్తుతనివాసం మద్రాసు. ఉన్నతమైన రెడ్డి మధ్యతరగతి కుటుంబం.
4. 1985 జనవరి 3 జననం. ఎత్తు 5'8". చదువు బి.ఇ(ఇ.సి.ఇ) హైదరాబాద్, యం.యస్(కాలిఫోర్నియా) అమెరికా. వృత్తి వ్యాపారం కాలేజీలు, కాంట్రాక్టులు మరియు కన్‌స్ట్రక్షన్స్. ఆస్తిపాటా 100కోట్లు. ఉన్నతమైన రెడ్డివ్యాపార కుటుంబం. స్వస్థలం కడపజిల్లా, ప్రస్తుతనివాసం హైదరాబాద్.
5. 1977 జూన్ 22 జననం. ఎత్తు 5'10". చదువు బి.కాం., పి.జి.డిప్లొమా ఎక్స్‌పోర్ట్ మేనేజర్. వ్యాపారం రియల్ ఎస్టేట్స్, కన్‌స్ట్రక్షన్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, హోటల్ ఇండస్ట్రీ. ఆదాయం నెలకు 5లక్షలు. ఆస్తివిలువ 40కోట్లు. ఉన్నతమైన రెడ్డివ్యాపారకుటుంబం. స్వస్థలం విశాఖపట్నం.
6. 1986 ఆగష్టు 31 జననం. ఎత్తు 5'5". చదువు బి.టెక్(కంప్యూటర్స్). ఉద్యోగం అప్లికేషన్స్ ఇంజనీర్ (ఒరాకల్ ఇండియా, హైదరాబాద్). జీతం నెలకు 60,000/-. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం, స్వస్థలం నెల్లూరుజిల్లా, ప్రస్తుతనివాసం హైదరాబాద్. ఆస్తిపాటా 3కోట్లు.
7. 1985 డిసెంబర్ 30 జననం. ఎత్తు 5'4". చదువు బి.టెక్. ఉద్యోగం సత్యం మహీంద్ర బెంగుళూరు. జీతం నెలకు 60,000/-, ఆస్తివిలువ 80లక్షలు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం అనంతపురంజిల్లా.
8. 1986 ఫిబ్రవరి 8 జననం. చదువు బి.ఇ, యం.యస్. ఎత్తు 5'2". ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తిపాటా 10కోట్లు. స్వస్థలం బెంగుళూరు.
9. 1990 సెప్టెంబరు 22 జననం. ఎత్తు 5'4". చదువు బి.టెక్(సి.యస్.సి). ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తిపాటా 1కోటి. స్వస్థలం నెల్లూరుజిల్లా.
10. 1987 సెప్టెంబరు 3 జననం. ఎత్తు 5'4". చదువు యం.బి.బి.యస్(బెంగుళూరు). ఉన్నతమైన రెడ్డివ్యాపారకుటుంబం, ఆస్తిపాటా 100కోట్లు. స్వస్థలం కడపజిల్లా, ప్రస్తుతనివాసం బెంగుళూరు.

వివరాలకు: కొండూరు సాయినారాయణరెడ్డి, 25-9-413, పొగతోటకు, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు-4. 9848034522 9440639460 పోస్టుబాక్స్ నెం.4 C/o లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక పోస్టుబాక్స్ నెం.1-2-2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు-3.

# రత్నం విజయకేతనం



పదవతరగతిలో విజయకేతనం ఎగురవేసిన 'రత్నాల'తో రత్నం కళాశాల యాజమాన్యం

గురువారం విడుదలైన పదవతరగతి ఫలితాలలో డా॥ కిషోర్స్ రత్నం జినెక్స్ట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ గ్రేడులతో విజయకేతనం ఎగురవేశారు. నెల్లూరులోని డా॥ కిషోర్స్ రత్నం సిబి, బ్యాచ్, ఒలంపియాడ్, రత్నం గ్లోబల్ స్కూల్, కాన్సెప్ట్ స్కూల్స్ గాయత్రినగర్, వేదాయపాళెంకు సంబంధించి మొత్తం 264మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 98శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 9.8గ్రేడ్‌లో 6మంది, 9.7గ్రేడ్‌లో 34మంది, 9.5గ్రేడ్‌లో 28మంది, 9గ్రేడ్‌పైగా 138మంది విద్యార్థులు సాధించి మరోసారి తమ సత్తా చాటారు. ఈ అద్భుత ఫలితాలు సాధించటం వెనుక విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల శిక్షణ, అందుకుగాను ప్రత్యేకంగా రూపొందించిన మెటీరియల్స్‌తో పాటు ఒక పద్ధతి ప్రకారం నిర్వహించిన పరీక్షలు ఎంతగానో తోడ్పడ్డాయని డా॥ కిషోర్స్ రత్నం జినెక్స్ట్ స్కూల్ జనరల్ మేనేజర్ రామమూర్తినాయుడు తెలిపారు. ఈ విజయానికి కారకులయిన ఉపాధ్యాయులను, విద్యార్థులను వారి తల్లిదండ్రులను డైరెక్టర్ డా॥కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, మేనేజర్స్ పాల్గొన్నారు.

## టొరెంటోకు డా॥ జగదీష్



నెల్లూరీయులు, నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్నేటివ్స్ డైరెక్టర్ డా॥ ఎ.జగదీష్‌కు జూన్ 3 నుండి 7వరకు టొరెంటో(కెనడా)లో జరగనున్న 19వ ప్రపంచ హైడ్రోజన్ ఎనర్జీ సదస్సులో పాల్గొనమని ఆహ్వానం అందింది. ప్రపంచస్థాయిలో జరిగే విజ్ఞానశాస్త్ర సదస్సులలో పాల్గొంటూ సింహపురి కీర్తిని ప్రజ్వలింపచేస్తున్న డా॥జగదీష్‌కు "లాయర్" శుభాకాంక్షలు.

# మోడరన్‌లో 96శాతం ఫలితాలు

2012 సంవత్సర 10వ తరగతి ఫలితాలలో సరస్వతినగర్‌లోని మోడరన్ స్కూల్ విద్యార్థులు 96శాతం ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ నాకాటి విజయకుమార్‌రెడ్డి తెలిపారు. మొత్తం 48మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 46మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ముగ్గురు విద్యార్థులు ఏ1 గ్రేడ్ కైవసం చేసుకున్నారు. విజేత విద్యార్థులకు కరస్పాండెంట్ అభినందనలు తెలిపారు.

# తొలివికెట్ పడింది

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం విచారణకు హాజరైన మోపిదేవిని అరెస్టుచేసి సిబిఐ అధికారులు ప్రభుత్వానికి సమాచారం అందించారు. తనను అరెస్ట్ చేయగానే మోపిదేవి తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. రాష్ట్ర రాజకీయచరిత్రలో అవినీతి కేసులకు సంబంధించి ఒక మంత్రి అరెస్ట్ కావడం ఇదే ప్రథమం.

వై.యస్. హాలి కేబినెట్‌లో నౌకాయాన, పెట్టుబడుల శాఖను మోపిదేవి నిర్వహించడం తెలిసిందే! ప్రకాశం, గుంటూరుజిల్లాల్లోని తీరప్రాంతంలో నిజాంపట్నం, వాడరేవుల వద్ద వాన్‌పిక్‌కు ఐసరానికి మించి 18వేల ఎకరాల భూములు కేటాయించారు. ఈ భూముల కేటాయింపులో మోపిదేవి కీలకపాత్ర పోషించారు. జగన్ అక్రమాస్తుల కేసుకు వాన్‌పిక్ భూముల కేటాయింపుకు లింకు వుండడం తెలిసిందే! వాన్‌పిక్ అధినేత నిమ్మగడ్డ ప్రసాద్ జగన్ సంస్థల్లో 800కోట్ల పెట్టుబడులు పెట్టివున్నారు. ఈ పెట్టుబడులకు వాన్‌పిక్ భూములకు ముడివేసే సిబిఐ విచారణ జరుగుతుంది. వాన్‌పిక్ వ్యవహారంలో ఇప్పటికే నిమ్మగడ్డ ప్రసాద్‌ను, అప్పటి రెవెన్యూ సర్వీస్ అధికారి బ్రహ్మానందరెడ్డిని అరెస్ట్ చేయగా, ఈ కేసులో మూడో కీలకనిందితుడిగా మోపిదేవి వెంకటరమణ అరెస్ట్ జరిగింది.

త్వరలోనే మరికొందరి మంత్రులకు కూడా సంకెళ్లుపడే అవకాశాలున్నాయి. మోపిదేవి అరెస్ట్‌తో అధికారాన్ని అడ్డాగా చేసుకుని అడ్డదిడ్డంగా జి.ఓలు జారీచేసిన మంత్రులంతా ఇప్పుడు వణుకుతున్నారు.

# ప్రజలే ఆమె కుటుంబం

(3వ పేజీ తరువాయి)

జిల్లాలో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన స్వర్గీయ సుబ్బరామిరెడ్డి ప్రకాశంజిల్లా ప్రజలు మరిచిపోని ఎరుగని స్థాయిలో ఆ జిల్లాలో అభివృద్ధి ఫలాలను పండించారు. ఆయన బ్రతికున్నన్నిరోజులూ ఏనాడూ అక్కడ ప్రజలకు ఎలాంటి లోటూ రానీయలేదు. పార్వతమ్మ యం.పి.గా వున్న సమయంలో సైతం ప్రజలకు బాగా చేరువయ్యారు. అందరికీ ఓ అమ్మలా ఆపదలో ఆదుకునే దేవతలా ఆమె తన సేవలందించారు. కొన్నేళ్ల తరువాత మళ్లీ ఆమె ఒంగోలు ప్రజల ఆశీస్సులను కోరుతున్నారు. రాజకీయంగా తన భర్తకు జన్మనిచ్చిన జిల్లాలోనే ప్రజాసేవలోనే తిరిస్తూ ప్రాణాలు వదిలిన హృదయ విదారక సంఘటనను ఒంగోలు ప్రజలు గుర్తుకు తెచ్చుకునేలా చేస్తున్నారు. ప్రకాశం జిల్లా ప్రజల సంక్షేమం కోసం తన భర్త పడిన తపనను అక్కడి ప్రజలకు గుర్తుకు చేస్తున్నారు. ఆయన ఆకాంక్షలను నెరవేర్చే అవకాశాన్ని తనకు ఇవ్వాలంటూ, అధికార కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో ఒంగోలు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధిచేసే వీలును తనకు కల్పించవలసిందిగా అభ్యర్థిస్తున్నారు. తన భర్త మరణించిన అనంతరం ప్రజలే తన కుటుంబంగా జీవిస్తున్న తనను ఓ కుటుంబసభ్యురాలిగా భావించి ఆశీర్వదించమని కోరుతున్నారు. ఒంగోలు నియోజకవర్గ ప్రజలు సైతం పార్వతమ్మకు నీరాజనాలు పలుకుతున్నారు. అభివృద్ధి సారధికి భార్యగా ఆమెను తమ హృదయాలకు హత్తుకుంటున్నారు.

● రాచకీయం

# అంతా స్వార్థమయం...!

**రాజకీయాలలో శాశ్వత శత్రువులూ, శాశ్వత మిత్రులూ వుండరనేది సహజం. ఎప్పుడు ఎవరు ఎవరితో జతకడ్తారో? ఎవరు ఎవరితో విభేదిస్తారో? చెప్పటం కష్టం.**

రాజకీయాలలో సాధారణంగా స్వార్థ రాజకీయాలు ఎక్కువగా ఉంటాయి. అప్పుడు, ఇప్పుడు కూడా ధన రాజకీయాలు జరుగుతూనే వున్నాయి. ఒకప్పుడు డబ్బు రాజకీయాలను శాసించేది కాదు. పదవిని పెంచుకోవటం, తన వర్గాన్ని కాపాడుకోవటం, తనను నమ్ముకున్న వారిని ఆదరించటం, వారి కుటుంబసభ్యులకు ఉద్యోగాలు, ఫ్యాక్టరీలకు లైసెన్స్‌లు, ఇతరత్రా ఇప్పించుకోవటం లాంటివే జరిగేవి. ఎలక్షన్లు వచ్చాయంటే పల్లెపల్లెలో జాతరలా వుండేది. ఎదుటివారి మీద విమర్శలు చేయాల్సి వచ్చినా - ఆ విమర్శల్లో పట్టుండేది. సునిశితత్వం, ముక్కుసూటితనం గోచరించేది. అధికారం కోసం అవాకులు, చవాకులు మాట్లాడేవారు కాదు. ఏదైనా ఒక ఘటన జరిగివుంటే ప్రతిపక్షాలు ఆ సంఘటనను తీవ్రంగా పరిగణిస్తూ ఉపన్యాసాలు ఇచ్చేవారు. ఆ సంస్కృతి పూర్తిగా ఇప్పుడు లేదు. అనాటి తరంవారు కొందరున్నా వారు కూడా పదిమంది నడిచే బాటనే ఎన్నుకున్నారు.

ప్రస్తుత రాజకీయాలను, అదీ ఆంధ్ర రాజకీయాలను విహంగ వీక్షణం చేస్తే ఇంతటి స్థాయికి దిగజారేవారు వీరేమి రాజకీయ మేధావులు అని ముక్కున వ్రేలేసుకోవాల్సిన పరిస్థితి.

వై.యస్.రాజశేఖరరెడ్డి ప్రతిపక్షనేతగా, పిసిసి అధ్యక్షుడిగా ఉంటూ రాష్ట్రంలో 9సంవత్సరాల తెలుగుదేశం పాలనకు చరమగీతం పాడారు. ఊహించనంతగా రాష్ట్ర రాజకీయాలను మలుపులు తిప్పాడు. 5సంవత్సరాల పాటు ఆయనేమేమి చేశాడో కానీ, ప్రజల్లో 'రాజన్న'గా మిగిలిపోయాడు. ఈరోజు కాంగ్రెస్‌పార్టీలో వుండేవారంతా ఆయనతో వున్నోళ్లే. ప్రతి విషయంలోనూ ఆయన తాన అంటే - తందాన అన్న వాళ్లే! కేంద్రం నుంచి రాష్ట్ర కాంగ్రెస్‌ను రక్షించడానికి వస్తున్న ఆజాద్ కానీ, వాయిలార్ కానీ, ఇంకా ఎందరో వైయస్సార్ ఢిల్లీకి వస్తున్నాడంటే ఎదురుచూసినవాళ్లే. ఈయన కోరిన కోరికలను తీర్చకుండా పంపిన దాఖలాలు లేవు. ఒక టర్మ్ రాష్ట్ర పాలనను నిర్వహించి, మరలా రెండవ టర్మ్ ఎన్నికల్లో అనూహ్యంగా ప్రతిపక్షాలు సైతం ఊహించని రీతిలో విజయలక్ష్మితో పాణిగ్రహణం చేశాడు. కాంగ్రెస్ నాయకులంతా వైయస్సార్ బహుముఖీన నాయకత్వాన్ని ఆనాడు పొగిడినవారే. నేటి సీఎం నుండి మంత్రులతో పాటు గొంతుచించుకొని అరుస్తున్న మాజీమంత్రులు, వృద్ధ కాంగ్రెస్ నాయకులందరూ ఆయన కరుణా కటాక్ష వీక్షణాలకై ఎదురుచూసినవారే.

ప్రకృతి తనలోకి వైయస్సార్‌ను తీసుకున్న తర్వాత, ఆయన వారసత్వం క్రింద రాజకీయాలు చేసేందుకు తలబడించారు. ఆనాడు సోనియా వారికి గుర్తురాలేదు. జగనే సర్వస్వమయ్యాడు. జగన్ కూడా తానే వీరందరికీ మార్గదర్శకుడుగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. నమ్మాడు. ఆఖరికి కుటుంబసభ్యుల్లో కూడా కలతలు రేగాయి.

అదేదో మహామంత్రం జపించినట్లుగా జగన్ పేరు ప్రజల నాలికల మీద నిలిచిపోయింది. ఎవరు అవునన్నా, ఎవరు కాదన్నా జగన్నామస్మరణ జరిగింది. జరుగుతోంది. ఉపఎన్నికల నేపథ్యంలో జగన్ హోరులో ఎదురు నిల్వలేక, నేరుగా వైయస్సార్‌పై అటాక్ మొదలుపెట్టారు, విమర్శలు చెలియలికట్ట దాటాయి. జగన్ ఎంత సంపాదించాడు? వైయస్సార్ కరుణాకటాక్షాలతో రాష్ట్రంలో ఎందరు లబ్ధిపొందారు? వై.యస్. ఆత్మ ఇప్పటి ఆర్థికస్థితి ఏమిటి? ఇవన్నీ ప్రక్కనపెడదాం.

వైయస్సార్ కాన్ఫిడెన్షియల్‌గా తమతో మరుగున మాట్లాడిన మాటల్లో వీరికి అవసరమైన వాటినే సభల్లో ప్రస్తావిస్తూ, ఆయన నాతో ఇలా అన్నాడు, అలా అన్నాడు అని అనటం ఎంతవరకు సమంజసం. ఆర్థిక సంబంధాలే ముఖ్యమా? మానవ సంబంధాలు ముఖ్యం కాదా? రాజకీయ పదవుల కోసం అసందర్భ, అబద్ధపు విమర్శలు చేయాల్సిన అవసరం ఎవరికైనా ఉందా? ప్రస్తుతం అధికారంలో వున్నవారు విమర్శలను ఎదుర్కొంటూ ఎలా మంత్రులుగా చెలామణి అవుతున్నారు? విచారణాధికారి మంత్రిని దొంగను ప్రశ్నించినట్లు ప్రశ్నిస్తుంటే కనీసం చీమ నెత్తురూ లేదా? మంత్రి మోపిదేవిని అరెస్టు చేశారు. మంత్రులు వణుకుతున్నారు. అయినా ఎందుకా పదవులు...?

ఇంత విచిత్ర రాజకీయాలలో నిజంగా న్యాయం కోసం, ప్రజల కోసం నిలబడుతున్న వారిశాతం ఎంత?

ఈ రాజకీయ కోడెల పోరులో కాళ్లు విరుగుతున్న లేగలంతా ప్రజలే. ఎన్నికల ఖర్చంతా ప్రజల డబ్బే. కోట్లల్లో దోచేసి ఎన్నికల సమయంలో వందల్లో రాలుస్తున్న ఈ రాచకీయ పక్షుల ఆటలు కట్టించాల్సింది ప్రజలే. ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా... అంతిమంగా ఓటమి మాత్రం ప్రజలదే!

# టెన్షన్.. అటెన్షన్!

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రమంతా టెన్షన్ అధికారపార్టీ అనుబంధ పోలీసుల్లో మాత్రం అటెన్షన్. జగన్ అరెస్ట్ తప్పదు. అందుకే ఇంత హడావిడి, 144సెక్షన్‌ను పెట్టాల్సిన అవసరం ఏమిటో సామాన్యుడికి అర్థంకావటంలేదు. గతంలో ఇందిరాగాంధీ నుంచి నేటి కనిమొళి వరకు అరెస్టులు జరిగితే ప్రభుత్వాలు కూలిపోలేదు, దేశం మండే అగ్నిగోళమైపోతుందన్న సినిమా డైలాగులు ఎట్లాపోయాయో?

రాష్ట్రంలో ఉపఎన్నికలు జరుగుతుంటే ఆ సమయంలోనే జగన్ అరెస్టుకు రంగం సిద్ధం చేయటం అంత అవివేకమైన పని ఇంకొకటి లేదంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి తిలోదకాలిచ్చి మూడు సంవత్సరాలైపోయింది. సినిమాల్లో చూపించినంత చీప్‌గా రాజకీయాలు జరుగుతున్నాయి. ప్రజలు అల్లో లక్ష్మణా అంటూ అల్లాడిపోతుంటే పట్టించుకోవటంలేదు. 'మాఫియా' అనే మాట ఇప్పుడు గ్రామాల్లో కూడా దోబుచేసుకుంది. అందినంత దోచేసుకుందామనుకొనే నాయకులు సిండికేట్ల మాఫియాగా తయారయిపోయారు. కష్టపడి పనిచేయటంకాదు. అసలు పనిచేసేవాడ్ని సెర్చ్‌లైట్ పెట్టి వెతకాల్సి వస్తుంది.

రాష్ట్రంలో ఉదయం లేచిన దగ్గర నుండీ మరలా తెల్లారేదాకా అలా ప్రతిరోజూ జగన్‌రెడ్డిపై విమర్శ, ప్రతి విమర్శలు. కొంతమంది తప్ప మీడియా యాజమాన్యాలు కూడా రెండుగా చీలిపోయాయి. చదివే పాఠకులు చూసే ప్రేక్షకులు పేపర్లు కరపత్రాలుగాను, మీడియా స్వంతదబ్బాగానూ భావించి ప్రక్కన పెట్టున్నారు.


అక్రమాస్తుల కేసుల్లో ఎంతమందిలేరు. తరచి చూస్తే రాజకీయ నాయకుల్లో 99 శాతంమంది అక్రమార్కులే. లక్షరూపాయలు లంచంతీసుకున్న బంగారు లక్ష్మణ్, లక్షలకోట్ల స్కామ్‌లో ఇరుకున్న కేంద్ర మంత్రులు, శాస్త్రవేత్తలు, లక్షకోట్లు భోంచేసిన రాజకీయనాయకుడు, తెల్లకార్డుదారుల పేరుతో కోటానుకోట్ల మద్యం దందా నడిపిన ఓ పార్టీ అధ్యక్షుడు, తమకేమీ సంబంధం లేదంటూనే ప్రభుత్వ ధనంతో అభివృద్ధి పేరుతో ఎస్టేట్‌లు డెవలప్ చేసుకున్న మంత్రులు, జేబుదొంగలు, ఖూనీకోర్లు - అందరినీ ఒకేగాటిన కట్టేస్తుంది యంత్రాంగం. ఆఖరుకు జైలులో కూడా వివక్షతే. తన బెడ్‌రూమ్ అంత సొగసుగా లేకపోయినా ఇంట్లో జరిగినట్లే జరిపేసుకుంటున్నారు.

అక్రమార్కులతో జైలు తలుపులు తెరుచుకుంటున్నాయి. జైల్లో వున్నారనే మాట తప్పితే. మిగతావన్నీ మామూలే. చేసిన వెధవపనులకు సిగ్గుపడకుండా తమను జేబుదొంగల సరసన ఉంచారంటూ జడ్జి ముందు మొత్తుకోళ్లు. ప్రత్యేక సౌకర్యాలు. ఒక తప్పు లేదా దొంగతనం, లేదా చైన్ స్నాచింగ్ చేసిన వాడి పట్ల పోలీసులు విచారించే స్టైల్ అందరికీ తెలిసిందే. అదే సమయంలో వైట్‌కాలర్ దుర్మార్గాలు చేసిన వారిని విచారించేందుకు ఖరీదైనకార్లు, అతిథి గృహాలు. ఇలాంటి స్థితిలో జగన్, జగన్‌తో అల్లుకుని వున్న సంబంధాలు గల వారిపట్ల తీసుకుంటున్న చర్యలకు ప్రజల్ని ఇంత పరేషాన్ చెయ్యాల్నా? చట్టం తనపని తాను చేసుకుపోతుందని పదే పదే చెప్పే నాయకులు చట్టం పరిధిలోని వారు కారా? అధికారపక్షం, ప్రతిపక్షం, అధికారులు, జైలుఅధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, ప్రజలు, మీడియా, ఆఖరికి అధిష్టానం అంతా జగన్‌రెడ్డినే స్మరిస్తున్నారు. తాము అటెన్షన్‌లో వుంటూ రాష్ట్ర ప్రజలను టెన్షన్‌కు గురిచేస్తున్నారు. జరిగేది ఎట్లా అయినా జరుగుతుంది. జరిగేది జరగకుండా ఎవరూ ఆపలేరు.

ఎన్నికల విషయంలో ఓటర్లు మాత్రం తమ తీర్పును తాము స్పష్టంగా చెప్పేస్తారు. ఇంత మాత్రానికి ఇంత హైరానా అవసరమా??? ఏమో??

ఇదీ నా కథ - 51
(1924 - 2011)

# అమ్మోరు చిత్ర నిర్మాణం




తర్వాత మా అబ్బాయి, సౌందర్య, సురేష్, రమ్యకృష్ణ మొదలైన తారాగణంతో 'అమ్మోరు' చిత్రం ప్రారంభించాడు. ఆ చిత్రానికి పేరూ, ఊరూ లేని రామారావు అనే కుర్రవాణ్ణి డైరెక్టర్‌గా పెట్టాడు. నేనా విషయం తెలుసుకుని కోడి రామకృష్ణ, రాజశేఖర్ కాంబినేషన్‌లో నువ్వు నిర్మించిన అన్ని చిత్రాలు విజయవంతమయ్యాయి. ఇప్పుడు ఒకేసారి ఇద్దరినీ మార్చవలసిన అవసరం ఏమొచ్చిందని శ్యామ్‌నడిగాను.

రాజశేఖర్ గురించి మీకు తెలియదు నాన్నా! వాడితో పిక్చర్ తీయడం కంటే అడుక్కుతినడం మేలు. ఇక కోడి రామకృష్ణను ఎందుకు మార్చానంటారా! ఇది చాలా లోబడ్జెట్ పిక్చర్. అందువలన కోడి రామకృష్ణ వంటి పెద్ద డైరెక్టర్ అక్కరలేదనుకున్నాను. అన్నాడు. పిక్చర్ పూర్తయ్యాక రష్ చూసి అనుకున్నట్లుగా రాలేదని భావించి శ్యామ్ తిరిగి కోడి రామకృష్ణనే ఆశ్రయించాడు.

అతను సౌందర్యను, సురేష్‌ను, రమ్యకృష్ణను తప్ప మిగతా ఆర్టిస్టులందరినీ మార్చి కథలో కొన్ని చేర్పులు, మార్పులు చేసి మొత్తం పిక్చర్ రీషూట్ చేశాడు. కాని టైటిల్ మాత్రం మార్చలేదు. 'అమ్మోరు' చిత్రంలో నేను రాసిన ప్రతి పాటా హిట్టయింది. ముఖ్యంగా క్లైమాక్స్‌లో సౌందర్య మీద చిత్రీకరించిన పాట పిక్చర్‌కు తలమానికమైంది.

ఆ చిత్రం ఎన్ని రోజులు షూటింగ్ జరిగినా సౌందర్య తన సొంత పిక్చర్‌గా భావించి సంపూర్ణ సహకారమందించింది. ఆమె కన్నడ నటియైనా తెలుగు ప్రేక్షకులు సౌందర్యను తమ ఆడపడుచుగా భావించారు. అంత గొప్ప నటీమణి హఠాత్తుగా అన్నతో సహా విమాన ప్రమాదంలో మరణించడం తెలుగు సినిమాపరిశ్రమ దురదృష్టం.

దుర్గగా నటించిన రమ్యకృష్ణ పతాకసన్నివేశంలో గ్రాఫిక్స్ ఆధారంతో అపరకాళిలా నటించింది. 'అమ్మోరు' 1995 నవంబరు 28వ తేదీన విడుదలై సంచలనాత్మక విజయం సాధించింది. అందుకు దర్శక నిర్మాతలు పడ్డ శ్రమ ఎంత ముఖ్యమో, అంతవరకు ఏ చిత్రంలోనూ లేని విధంగా బ్రిటన్ యువకుడు క్రిష్ (క్రిష్ణ పర్ స్టాలిన్ హోమ్) రూపొందించిన గ్రాఫిక్స్ అంతే ముఖ్యం.

అమ్మోరు తమిళం, హిందీ డబ్బింగ్ రైట్స్ ద్వారా పెద్ద లాభం వచ్చింది. ఆ విజయదర్పంతో మా అబ్బాయి నా చెయిదాటి పొయ్యాడు. కొన్ని సందర్భాలలో నన్ను నిర్లక్ష్యంగా చూసి నా మనస్సు తీవ్రంగా గాయపరిచాడు. అయినా వాడిలో ప్రవహించేది నా రక్తమే కదా అని సరిపెట్టుకున్నాను.

ప్రపంచ సినిమాచరిత్రలో వచ్చే మార్పుల్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకనుగుణంగా తన చిత్రాలను రూపొందించడంలో శ్యామ్ ఇతర నిర్మాతలకంటే ముందుంటాడు.

'అమ్మోరు' తర్వాత ఎవరితో పిక్చర్ తీయాలి? కథ ఎలా వుండాలి? అన్న మీమాంసతో సుమారు రెండుసంవత్సరాలు గ్యాప్ తీసుకొని హీరో వెంకటేష్‌ను దృష్టిలో పెట్టుకొని ఒక కథ తయారుచేశాడు. హీరో పాత్ర గెటప్ ఎలా ఉండాలో నిర్ణయించడం కోసం వెంకటేష్‌కు మేకప్ వేయించి రకరకాల స్టిల్స్ తీయించాడు.

రాజశేఖర్ గురించి మీకు తెలియదు నాన్నా! వాడితో పిక్చర్ తీయడం కంటే అడుక్కుతినడం మేలు.

అందులో తనకు, వెంకటేష్‌కు బాగా నచ్చిన ఫోటో ఎన్‌లార్జ్ చేయించాడు శ్యామ్. వెంకటేష్ ఆ ఫోటో తీసుకొని నా వద్దకు వచ్చి అంకుల్ ఇన్నాళ్ళకు శ్యామ్, నేను కలిశాం. నా గెటప్ ఇలా వుంటుంది. మా ఇద్దరి కలయికతో సాధించే విజయం మీరే చూద్దురు గాని అని చెప్పి ఆనందంగా వెళ్ళిపోయాడు.

శ్యామ్, వెంకటేష్ హీరోగా పిక్చర్ తీయబోతున్నాడన్న వార్త చిరంజీవికి తెలిసింది. అప్పట్లో వరుస అపజయాలతో తల్లడిల్లిపోతున్న చిరంజీవి వెంటనే అల్లు అరవింద్‌ను శ్యామ్ దగ్గరకు పంపి ఇంటికి పిలిపించుకొని చెవిలో ఏం ఊదాడో తెలియదు గాని, వెంకటేష్‌కు బదులుగా చిరంజీవితో పిక్చర్ తీయడానికి సిద్ధపడ్డాడు. ఆ మార్పు తనకు జరిగిన అవమానంగా వెంకటేష్ భావించడంలో తప్పులేదు. మా అబ్బాయి అలా చేయడం మంచిది కాదని నేనూ బాధపడ్డాను.

## అంజి చిత్ర నిర్మాణం

చిరంజీవిని దృష్టిలో వుంచుకొని ఏదో ఇంగ్లీషు పిక్చర్ ఆధారంతో మరోకథ తయారు చేసి సంవత్సరం తర్వాత 'అంజి' చిత్రం ప్రారంభించాడు శ్యామ్. ఆ చిత్రానికి కూడా దర్శకుడు కోడి రామకృష్ణే. ఛాయాగ్రాహకుడు చోటా కె.నాయుడు. సంగీత దర్శకుడు మణిశర్మ.

'అంజి'లో చిరంజీవితో పాటు అతని అన్న నాగబాబు, రామిరెడ్డి, హిందీ ఆర్టిస్టు టీనా ఆనంద్, ఐదారు మంది బాల బాలికలు కాక హీరోయిన్‌గా నమ్రతా శిరోద్కర్ నటించింది. ఒక పాట రమ్యకృష్ణ మీద, మరో పాట రీమాసేన్ మీద చిత్రీకరించారు.

ఆ చిత్రంలో నేను ఒక్క పాట కూడా రాయలేదు. ఎందుకు రాయలేదన్న ప్రశ్నకు నా వద్ద సమాధానం లేదు. 'అంజి' కూడా ప్రధానంగా గ్రాఫిక్స్ మీద ఆధారపడ్డ చిత్రం. 'అమ్మోరు' చిత్రానికి అద్భుతంగా గ్రాఫిక్స్ అందించిన క్రిష్, తర్వాత ఆ రంగంలో అగ్రశేణికి చేరుకొని లండన్‌లో స్థిరపడ్డాడు. అతన్ని వదులుకోవడం ఇష్టం లేక వాడు అడిగినంత డబ్బు ఇచ్చేందుకు అంగీకరించి దఫాల వారీగా మొత్తం చెల్లించాడు శ్యామ్. అంతేకాకుండా తరుచూ లండన్ వెళ్ళి క్రిష్ దగ్గర కూర్చొని క్లైమాక్స్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ వర్క్ చూసి అవసరమైన సలహాలిచ్చి వచ్చేవాడు.

'అంజి' చిత్రం షూటింగ్ ఏకధాటిగా ఐదారేళ్ళు జరిగింది. చిరంజీవి తన సంపూర్ణ సహకారం అందించాడు. ఐనా నిర్మాణ వ్యయం అంచనాలకు మించి అనేక రెట్లు పెరిగింది. ఫలితంగా నాకు మాట మాత్రం కూడా చెప్పకుండా శ్యామ్ హైదరాబాద్‌లోని గెస్టుహౌస్‌ను, మద్రాసులోని రెండు ఇళ్లను వచ్చిందే చాలని అమ్మేశాడు. నేను వాడి ఆర్థిక బాధలు చూసి నా బాధనణుచుకున్నాను.

(ఇంకా వుంది)




పూండ్ల చెంచురెడ్డి గారు

సంస్మరణ

మా అభ్యున్నతికి కారకులు, మాకు స్ఫూర్తిప్రదాతలు,
బంధుజనప్రియులు, సమతావాది

పూండ్ల చెంచురెడ్డి గారు

పరమపదించి తేది.27-05-12 నాటికి
ఇరవైనాలుగు సంవత్సరాలు నిండుతాయి.
ఆ పుణ్యమూర్తిని సంస్మరించుకొంటూ...

భార్య : పూండ్ల కామేశ్వరమ్మ

కుమారులు :
డా॥ పూండ్ల శ్రీనివాసులురెడ్డి
పూండ్ల వెంకురెడ్డి
మరియు కుటుంబసభ్యులు

PDF Compressor Free Version



## ఆ పార్టీలను నమ్మొద్దు

- బీద రవిచంద్ర



అసమర్థ కాంగ్రెస్‌పార్టీ, అవినీతి వైయస్సార్సీలను నమ్మవద్దంటూ పిలుపునిచ్చాడు తెలుగుదేశంపార్టీ నాయకుడు బీద రవిచంద్ర.

సోమవారం ఉదయగిరి తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడాడు. ఉదయగిరి గ్రామాలు సరైన రోడ్లకు, కనీస మంచి నీటి వసతికి నోచుకోలేదన్నాడు. కాంగ్రెస్‌పార్టీ, గతంలో ఈ ప్రాంతంలో అధికారం చెలాయించి దోచుకున్నారని విమర్శించాడు. వాళ్లే ఇప్పుడు వైయస్సార్ పార్టీలోకి గోడదూకి మరలా మోసపు మాటలతో ప్రజల ముందుకు వస్తున్నారన్నాడు. తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా బొల్లినేని రామారావుకు విజయం చేకూర్చండని పిలుపునిచ్చాడు. మేకపాటి రాజమోహనరెడ్డి పార్లమెంటు సభ్యత్వానికి ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందని ప్రశ్నించాడు. స్వార్థరాజకీయాల కారణంగా నెల్లూరు పార్లమెంటు స్థానానికి ఉపఎన్నికలు వచ్చాయని, ఇలా ప్రజాధనం దుర్వినియోగంకావడానికి జగనే కారకుడని ఆయన అన్నాడు. వంటేరు వేణుగోపాల రెడ్డిని నెల్లూరు పార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ అభ్యర్థిగా మీ ముందుకు తీసుకొని వచ్చామని, ఆశీర్వదించండని ఆయన ప్రజలను కోరాడు.

## ఋణం తీర్చుకుందాం

- స్టార్ అజీజ్




స్టార్ అజీజ్‌గా గుర్తింపు పొందిన అబ్దుల్ అజీజ్ వైయస్సార్సీ పార్లమెంటు అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి విజయం కోసం నగరంలో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నాడు. దీనిలో భాగంగా నగరంలోని 19వ డివిజన్‌లో 21వ తేదీ పాదయాత్ర నిర్వహించాడు.

ఈ సందర్భంగా అజీజ్ తన ప్రసంగంలో జగన్ తన తండ్రి దివంగత మహానేత వై.యస్.రాజశేఖరరెడ్డి పోలికలనే కాకుండా ఆశయాలను సైతం పుణికిపుచ్చుకున్నాడని, భవిష్యత్ ముఖ్యమంత్రి ఆయనేనని అన్నారు.

కార్యక్రమంలో వైయస్సార్సీ మహిళా కన్వీనర్, రైతుసంఘం నాయకులు, వైయస్సార్సీ నెల్లూరు, రూరల్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కులమతాలకతీతంగా...

# అందరూ ఆ 'రాముడి' వెంటే



నెల్లూరు లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న డా॥ టి.సుబ్బరామిరెడ్డి అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందుతున్నారు. ప్రజలలో తనపట్ల అభిమానాన్ని అంతకంతకు పెంచుకుంటూపోతున్నారు. నెల్లూరు నగరంలో 20వ తేదీ ఒక్కరోజే జరిగిన ఆత్మీయ అభినందన సభలను చూస్తుంటేనే ఇది అర్థమవుతుంది.

సుబ్బరామిరెడ్డికి మద్దతుగా మన్సూర్‌నగర్‌లోని ఖరీజా మసీదులో ముస్లింలు ఆత్మీయసదస్సు నిర్వహించారు. విక్రమ సింహపురి బ్రాహ్మణసమాఖ్య వాళ్లు నెల్లూరు మినీబైపాస్‌లోని పరమేశ్వరీ కళ్యాణమండపంలో బ్రాహ్మణ ఆత్మీయసదస్సు ఏర్పాటు చేసారు. నెల్లూరు అర్బన్ ఆర్యవైశ్య సంఘం వాళ్లు స్టోన్‌హౌస్‌పేటలోని ఎస్‌బిఎస్ కల్యాణ మండపంలో సుబ్బరాముడికి అభినందనసభ నిర్వహించి ఘనంగా సత్కరించారు.

ముస్లింల ఆత్మీయసదస్సుకు మాజీమంత్రి షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా విచ్చేసి... సుబ్బరామిరెడ్డి అందరి మనిషని, ఇలాంటి మంచి వ్యక్తిని గెలిపించడం ద్వారా ముస్లింలు మంచికి మానవతకు అండగా నిలుస్తారని చాటాలని చెప్పాడు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సుబ్బరామిరెడ్డి విజయం కోసం ప్రార్థనలు నిర్వహించారు.

పరమేశ్వరి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పుష్పగిరి పీఠాధిపతి విద్యానృసింహభారతి మాట్లాడుతూ సుబ్బరామిరెడ్డి చేసిన మంచిపనులే ఆయనకు శ్రీరామరక్షలా తోడుంటాయన్నాడు. ఆయనలో మంచివుంది... మీలో మంచిని ఆదరించే గుణముంది. కాబట్టి సుబ్బరామిరెడ్డి విజయం సాధిస్తారన్నాడు. బ్రాహ్మణ సేవాసంఘం నాయకులు వి.చంద్రమౌళి, వాస్తు రామచంద్ర, రాళ్లపల్లి రామసుబ్బారావు, ఏవిఎస్ కృష్ణమోహన్, ఆలూరి శిరోమణిశర్మ తదితరులు సుబ్బరామిరెడ్డిని సత్కరించారు.

ఎస్‌బిఎస్ కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట గురుబ్రహ్మం ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆర్యవైశ్య ప్రముఖులంతా కలిసి సుబ్బరామిరెడ్డిని ఘనంగా సన్మానించారు.

అలాగే ఇందిరాభవన్‌లో యువసామ్రాట్ నాగార్జున అభిమానులు టీఎస్ఆర్‌కు తమ మద్దతు పలికారు. నాగ్ అభిమానులు ఆయనను భారీపుష్పమాలతో సత్కరించారు.



ముస్లిం ఆత్మీయసదస్సులో షబ్బీర్ అలీ, టి.ఎస్.ఆర్, వివేకా



బ్రాహ్మణసంఘం సమావేశంలో ప్రసంగిస్తున్న టి.ఎస్.ఆర్



సుబ్బరాముడిని సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు



విల్లును ఎక్కుపెట్టి...



'నాగ్' పాటలకు నృత్యం చేస్తూ...



టీఎస్ఆర్, వివేకా, ముంగమూరులకు అభిమానుల సత్కారం

## టీఎస్సార్ విజయం చారిత్రాత్మక అవసరం - అందరి ఆకాంక్ష

డా॥ తిక్కవరపు సుబ్బరామిరెడ్డిని నెల్లూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకోవటం ఒక చారిత్రక అవసరం అన్నాడు ఎన్నికల పరిశీలకుడు డా॥ఎస్.ఏ. రెహమాన్. నెల్లూరులో ముస్లిమ్ మైనారిటీలు మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించాడు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న తిక్కవరపు సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరును అగ్రగామిగా చేసి ఈ ప్రాంత, నా స్వంత ప్రజల ప్రేమను పొందాలనేదే నా తాపత్రయం అన్నాడు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల గుర్తు అయిన హస్తంపై ఓటువేసి విజయఢంకా మ్రోగించాలని ఆయన పిలుపునిచ్చాడు. నెల్లూరుజిల్లాను దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రమంత్రులను తీసుకొని వచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని ఆయన హామీ ఇచ్చాడు.

నెల్లూరు రామ్మూర్తినగర్‌లో గల నాయీ బ్రాహ్మణ సేవాసమితి ఏర్పాటుచేసిన ఆత్మీయసదస్సులో కూడా ఆయన పాల్గొన్నాడు. నాయీబ్రాహ్మణులకు ప్రత్యేక విశిష్టత ఉందన్నాడు టి.యస్.ఆర్., ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి, తనకు ఘనవిజయం సాధించేందుకు ఢమరుకం మ్రోగించాలన్నాడు. తన పట్ల నాయీ బ్రాహ్మణులు చూపుతున్న అభిమానాన్ని జన్మలో మరచిపోనన్నాడు. ప్రజలు సమస్యలతో అర్ధరాత్రి వచ్చి తలుపుతట్టి పిలిచినా పలుకుతానన్నాడు. నెల్లూరుజిల్లా గడ్డ ఎంతో శక్తివంతమైందని అంటూ ఇక్కడ తను జన్మించటం పూర్వజన్మ సుకృతంగా ఆయన అభివర్ణించాడు.

నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు టీయస్ఆర్‌ను ఘనంగా, ఆత్మీయంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయన మనుమడు రాజీవ్‌రెడ్డి, నాయీ బ్రాహ్మణ చైతన్య సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వినుకొండ వెంకటేశ్వర్లు, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు ఏ.రాజ్‌కుమార్, నాయీ బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

అనంతరం కార్యాలయానికి చేరుకున్న టి.యస్.ఆర్‌కు క్రైస్తవ మత పెద్దలు విజయం చేకూరాలని ప్రార్థనలు నిర్వహించారు. టి.సుబ్బరామిరెడ్డి మహోన్నత నాయకుడని ఆరిలోవా పాస్టర్స్ అసోసియేషన్ ఛీఫ్ అడ్వయిజర్ బిషప్ అద్దేపల్లి సాల్మన్ పేర్కొన్నారు. ఆయనకు సర్వమతాలు - సమ్మతాలేనన్నాడు.



నాయీ బ్రాహ్మణ సేవా సమితి సమావేశంలో టీఎస్ఆర్



ఏ.ఎస్.పేట దర్గాలో ప్రార్థన నిర్వహిస్తూ...

PDF Compressor Free Version





## నగరమంతా జనం... జనం...

# సుబ్బరాముడి ప్రభంజనం!

ఆరోజు ప్రపంచం నలుమూలల నుండి లక్షలాదిగా భక్తులు తరలివచ్చే బారాషహీద్‌దర్గా రొట్టెలపండుగ కాదు... రంగరంగ శ్రీరంగ... అంటూ నలుమూలలనుండి వేలాదిగా భక్తులు విచ్చేసే శ్రీతల్పగిరి రంగనాథస్వామి రథోత్సవం అంతకన్నా కాదు... ఓ పక్క సూర్యుడు మండుతున్నాడు, ఇంట్లో నుండి అడుగు బయటపెడితే నిప్పులకుంపటే. గుండెలవిసే ఎండలకు భయపడే చాలామంది ఇళ్లు దాటి పనులకు కూడా వెళ్లడం లేదు. మరి ఇంత మండుటెండల్లో కూడా... నెల్లూరు నగరంలో ఎటుచూసినా జనం... జనం వరద... జన ప్రవాహం... జన తుఫాన్ అంటే కూడా చాలదేమో! జన సునామీ నెల్లూరును ముంచెత్తింది. నగరంలో ఏ రోడ్డులో చూసినా జనం ఉరుకులు పరుగులు... వారి చేతుల్లో రెపరెపలాడుతున్న మూడురంగుల కాంగ్రెస్ జెండాలు. అన్ని వీధుల్లో నుండి వెళ్తున్న జనప్రవాహం వాగులు నదుల్లో కలిసి, నదులు సముద్రంలో కలిసినట్లుగా ఒకే చోటకు చేరుతున్నాయి. ఆ ప్రాంతమే రామ్మూర్తినగర్‌లోని నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ కార్యాలయం.

మే 24వ తేదీ ఉదయం నగరంలో పరిస్థితి ఇది. నెల్లూరు నగరంలోకి ఎన్ని దారులున్నాయో అన్ని దారుల్లోనూ జనప్రవాహమే. ఉదయం 7గంటల నుండే చేతుల్లో కాంగ్రెస్ జెండాలతో జయజయ ధ్వానాలతో ప్రజలు తరలి రావడం మొదలుపెట్టారు. ఒకరు పదులు, పదులు వందలై, వందలు వేలై... నేల ఈనిందా... నింగి విరిగిందా అన్నట్లు ఇసుకేస్తే రాలనంతగా జనం. 10గంటలకల్లా నగరం జనసముద్రమైంది. నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా టి.సుబ్బరామిరెడ్డి నామినేషన్ సందర్భంగా గురువారం జనసునామీతో నెల్లూరు నగరం పోటెత్తింది. జన ప్రభంజనం ఎలావుంటుందో ఆ జనాన్ని చూస్తే అర్థమైంది. ఒక వ్యక్తి పట్ల అభిమానముంటే మండేసూర్యుడు సైతం జనసంకల్పం ముందు చల్లబడి పోవాల్సిందేనని నిరూపించబడింది.

'నభూతో నభవిష్యతి' అన్న రీతిలో గురువారం టి.సుబ్బరామిరెడ్డి నామినేషన్ కార్యక్రమం జరిగింది. ఉదయం 10గంటలకు రామ్మూర్తినగర్‌లోని కాంగ్రెస్ కార్యాలయం వద్దకు వేలాదిమంది అభిమానులు, కార్యకర్తలు, నాయకులు చేరుకున్నారు. నెల్లూరు పార్లమెంట్ చరిత్రలో ఎప్పుడూ లేనంత ఘనంగా ఎవరూ చేయలేనంత గొప్పగా వేలాదిమంది ప్రజలు విజయీభవ అని ఆశీర్వదిస్తుండగా, బాణాసంచామోతలు, పూలవర్షం మధ్య టి.ఎస్.ఆర్ నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరారు. సరిగ్గా విఆర్‌సి సెంటర్ వద్దకొచ్చేసరికి... అక్కడొక జనసముద్రం. విఆర్‌సి సెంటర్ నలువైపులా ఏ రోడ్లో చూసినా కట్టలు తెగిన జనప్రవాహం. ఇన్ని వేలమంది ప్రజలు మండుటెండలను సైతం లెక్క చేయకుండా తన మీద అభిమానంతో వచ్చేసరికి సుబ్బరామిరెడ్డి చలించిపోయారు. మీ అభిమానానికి కృతజ్ఞతలు... మీరు చూపించే అభిమానానికి జీవితాంతం మీ సేవచేసి మీ ఋణం తీర్చుకుంటానని చెప్పారు. విఆర్‌సి సెంటర్ నుండి జడ్పీ ఆఫీసు మీదుగా ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా టి.సుబ్బరామిరెడ్డి సరిగ్గా 12.05 సమయంలో నామినేషన్ దాఖలు చేసారు.

కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్‌శాఖామంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, సి.వి.శేషారెడ్డి, జి.వి. సంజయ్‌రెడ్డి, పి.చెంచలబాబుయాదవ్, చాట్ల నరసింహారావు, మాజీమేయర్ భానుశ్రీలు పాల్గొన్నారు.

సుబ్బరామిరెడ్డి అభిమానులు, చిరంజీవి, నాగార్జున ఇతర సినీ హీరోల అభిమానులు, పెద్దసంఖ్యలో మహిళలు, వృద్ధులు, యువకులు, కళాకారులు, అన్ని సామాజికవర్గాల, సంఘాల ప్రతినిధులు విచ్చేసి టి.ఎస్.ఆర్ నామినేషన్ మహోత్సవంలో పాల్గొన్నారు.



గుర్రంపై వివేకా ప్రచారం



ప్రచారరథంపై టి.యస్.ఆర్, జి.వి.సంజయ్, పనబాక, ముంగమూరు





డప్పుల కోలాహలం



హారతిస్తున్న మహిళలు

టి.యస్.ఆర్. మాస్కులతో అభిమానులు



Edited, Published, Printed & owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY**, Executive Editor-**G.SREENIVASULU REDDY**.